ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

# SUPHALA AKSHARAM

SATURDAY 25TH JULY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 129 COST : 3\- KHAMMAM, TELANGANA

శనివారం 25 జూలై 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక :129 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫార్మ్‌లు అందించాలి

జిల్లా కలెక్టర్లతో సిఎస్ వీడియో కాన్ఫరెన్స్

హైదరాబాద్,జులై 24: ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్ళు, రెసిడెన్షియల్ పాఠశాలలోని ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫార్మ్ ల చొప్పున నెలరోజుల్లోగా యూనిఫారం లను అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను అధికారులను ఆదేశించారు. స్కూల్ యూనిఫామ్ ల తయారీ, పంపిణీ, ఎల్-నినో నేపథ్యంలో చేపట్టిన ప్రత్యామ్నాయ ప్రణాళికపై శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి సిఎస్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# జనావాసాల్లోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

- ఓఆర్ఆర్ లోపల ప్రభుత్వ భూముల గుర్తింపు
- పోలీసు, రెవెన్యూ, రవాణా శాఖల భూముల సేకరణ
- క్యూర్ పరిధిలో ఇళ్ల నిర్మాణంపై సిఎం రేవంత్ సమీక్ష



హైదరాబాద్,జూలై24 నగరంలోని కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ క్యూర్ పరిధిలో నిర్మించే ఇందిరమ్మ ఇళ్లు జనావాసాల పరిధిలోనే ఉండేలా చూడాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. క్యూర్ పరిధిలో ఇళ్లపై ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఓఆర్ఆర్ లోపల నిరుపయోగంగా ఉన్న వివిధ స్థలాలను గుర్తించాలని సూచించారు. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో స్థలాలను గుర్తించినట్లు అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. పోలీసు, రెవెన్యూ, రవాణా శాఖలకు సంబంధించిన స్థలాలను తీసుకుని.. ఆయా శాఖలకు వేరే చోట కేటాయించాలని రేవంత్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లను జనావాసాలకు దూరంగా కేటాయిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఇబ్బందులు తలెత్తడంతో పాటు అవి నిరుపయోగంగా మారే అవకాశముందని సీఎం అభిప్రా యపడ్డారు. ప్రజల పని ప్రదేశాలకు దగ్గరగా.. జనావాసాల పరిధిలో ఇళ్లు నిర్మిస్తే నిరుపేదలు జీవనోపాధి కోల్పోకుండా ఉంటారన్నారు. క్యూర్ ఏరియాలోని పలు నియోజకవర్గాల్లో ఒక్కో ప్లాట్ దాదాపు 528 చదరపు అడుగుల విస్తీర్ణంతో, 400 చదరపు అడుగుల కార్పెట్ ఏరియాతో ఇళ్లు నిర్మించనున్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి దాదాపు రూ.11 లక్షలు ఖర్చవుతుండగా, దీనిలో ప్రభుత్వం రూ. 5 లక్షల మేర సబ్సిడీని అందించనుంది. మిగిలిన రూ.6 లక్షలు లబ్దిదారుడి వాటాగా చెల్లించాల్సి ఉంటుంది. భూమికయ్యే ఖర్చు

➢ మిగతా 2వ పేజీలో..



## పేపర్ లీక్ కేసులపై కఠిన నిర్ణయం

- దోషులకు పదేళ్ల జైలు..పదికోట్ల జరిమానా
- చట్టంలో మార్పులకు కేంద్ర కేబినేట్ నిర్ణయం
- అధికారికంగా వెల్లడించని ప్రభుత్వం

న్యూఢిల్లీ,జులై 24 : పేపర్ లీకులకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకు సంబంధించిన చట్టాన్ని సవరించేందుకు ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించినట్లు సంబంధిత వర్గాల సమాచారం. ముఖ్యంగా ప్రశ్నపత్రాల లీక్‌ల ఘటనలో దోషులకు పదేళ్ల వరకు జైలు శిక్ష, రూ.10 కోట్ల వరకు జరిమానా విధించేలా ముసాయిదా బిల్లును రూపొందించినట్లు తెలుస్తోంది. ఈ బిల్లును క్యాబినెట్ ఆమోదించింది. అయితే, దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. 2024 నాటి ప్రవేశ పరీక్షల (అక్రమ పద్ధతుల నివారణ) చట్టానికి

➢ మిగతా 2వ పేజీలో..

## సింగరేణి విస్తరణకు ప్రజా ప్రభుత్వం నిర్ణయం



- రేర్ ఎర్త్ మినరల్స్ మైనింగ్‌లోకి సింగరేణి విస్తరణ
- సింగరేణి భవిష్యత్తుకు అండగా ప్రజా ప్రభుత్వం
- బొగ్గే కాకుండా.. కొత్త రంగాల్లోకి సింగరేణి
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

భద్రాద్రి కొత్తగూడెం,జూలై24 సింగరేణిని కాపాడుకోవడానికి, బలోపేతం చేయడానికి, అంతర్జాతీయ స్థాయికి విస్తరించడానికి ప్రజా ప్రభుత్వం పూర్తి స్థాయిలో మద్దతుగా ఉంటుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. సింగరేణి అభివృద్ధి కోసం ప్రభుత్వం తలుపులు 24 గంటలూ తెరిచే ఉంటుందని భరోసా కల్పించారు. రాబోయే 15 - 20 ఏళ్లలో ఇంధన రంగం స్వరూప స్వభావాలు పూర్తిగా మారబోతున్నాయని ఆయన అన్నారు. సోలార్, పంప్డ్ స్టోరేజ్, విండ్, హైడ్రోజన్, రేర్ ఎర్త్ మినరల్స్,

➢ మిగతా 2వ పేజీలో..



## గ్లోబరీనా సంస్థ నిర్వాకంతో 28మంది బలి

- మీడియా సమావేశంలో మండిపడ్డ పిసిసి చీఫ్

➢ 2వ పేజీలో..

## డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపేందుకు కఠిన నిబంధనలు

- ఉన్నతాధికారులకు సిఎం రేవంత్ అదేశాలు

హైదరాబాద్,జులై 24 డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపేందుకు కఠిన నిబంధనలు తీసుకురావాలని ఉన్నతాధికారులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. డ్రగ్స్ నిరోధంపై ప్రభుత్వం

➢ మిగతా 2వ పేజీలో..

## ఢిల్లీ ఆందోళన ముసుగులో అరచాక శక్తులు

- పార్లమెంట్‌పై దాడి చేసేందుకు కుట్రలు
- పోలీసులు, జర్నలిస్టులపై దాడులకు తెగించారు
- గతంలో అన్ని రాష్ట్రాల్లో పేపర్లు లీక్ అయితే వారంతా రాజీనామా చేశారా
- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

➢ 2వ పేజీలో..

## కాక్రోచ్ ఆందోళనలకు బీఆర్ఎస్ సంఘీభావం

- కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే
- ఇందిరాపార్క్ ధర్నాలో కెటిఆర్ డిమాండ్

➢ 2వ పేజీలో..

# నీట్‌పై పార్లమెంట్‌లో ఆగని ఆందోళన

- వరుసగా ఐదోరోజూ కొనసాగని సభ
- లోక్‌సభ సోమవారానికి వాయిదా
- రాజ్యసభలో వందేమాతరం బిల్లు పెట్టిన నిత్యానందరాయ్




న్యూఢిల్లీ,జూలై24 లోక్‌సభ, రాజ్యసభల్లో పేపర్ లీక్‌లపై చర్చ జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో లోక్‌సభ ప్రారంభమైన కొద్ది సేపటికే మధ్యాహ్నం 12:00 గంటల వరకు వాయిదా పడింది. అధికార, ప్రతిపక్షాల మధ్య ప్రతిష్ఠంభన కొనసాగింది. నీట్ యూజీ సహా దేశవ్యాప్తంగా చోటుచేసుకున్న పరీక్షల పేపర్ లీక్ వ్యవహారం పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో తీవ్ర దుమారానికి దారితీసింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం సహా ప్రధాని నరేంద్ర మోదీ సభాముఖంగా క్షమాపణ చెప్పాలని ప్రతిపక్షం డిమాండ్ చేసింది. మరోవైపు.. పరీక్షల పేపర్ లీకేజీలను అరికట్టేందుకు కఠిన శిక్షలు విధించేలా కొత్త బిల్లును తీసుకొస్తామని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. కేంద్ర మంత్రివర్గ సమావేశంలో తుది రూపుదిద్దిన తర్వాత ఆ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెడతామన్నారు. ఈ విషయమై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ.. నీట్ అంశంపై సభలో చర్చ జరగాల్సిన అవసరముందన్నారు. మరోవైపు.. విద్యార్థులపై జులై 20న జరిగిన పోలీస్ చర్యలో పెల్లెట్ గన్స్ వినియోగించారని తృణమూల్ కాంగ్రెస్ ఆరోపించింది. ఈ అంశాన్నీ పార్లమెంట్‌లో లేవనెత్తనున్నట్లు పార్టీ రాజ్యసభ ఉపనేత సాగరికా ఘోష్ వెల్లడించారు. ఈ ఘటనపై ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో అధికార, విపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం నెలకొనడంతో స్పీకర్.. లోక్‌సభను సోమవారానికి

➢ మిగతా 2వ పేజీలో..

## నీట్‌పై పార్లమెంట్‌లో ఆగని ఆందోళన

వాయిదా వేశారు. ఇదిలావుంటే వందేమాతరం గేయానికి చట్టబద్ద రక్షణ కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం శుక్రవారం రాజ్యసభలో 'వందేమాతరం బిల్లు'ను ప్రవేశపెట్టింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ సభలో బిల్లును ప్రవేశపెట్టారు. ఈ గేయాన్ని ఉద్దేశపూర్వకంగా అవమానించే వారికి జైలుశిక్ష సహా ఇతర శిక్షలు విధించేలా, అలాగే గేయాన్ని పూర్తిగా ఆలపించాల్సిందేననే నిబంధనలనూ ఇందులో పొందుపరిచారు. అయితే.. ఈ బిల్లుపై విపక్ష సభ్యులు తీవ్ర అభ్యంతరం తెలుపుతూ సభలోనే ఆందోళనకు దిగారు. బిల్లు వ్యక్తిగత స్వేచ్ఛ, రాజ్యాంగ హక్కులను కాలరాస్తోందని ఆరోపించారు. అధికార, విపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం నెలకొనడంతో సభలో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో రాజ్యసభ కార్యకలాపాలను సభాపతి సోమవారానికి వాయిదా వేశారు.

# పేపర్ లీక్ కేసులపై కఠిన నిర్ణయం

కేంద్రం కీలక సవరణలు చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ చట్టం కింద ప్రశ్నపత్రాల లీకేజీకి పాల్పడిన వ్యక్తిగత కేసుల్లో దోషులకు 3-5 ఏళ్ల జైలు శిక్ష, రూ.10లక్షల వరకు జరిమానాను విధిస్తున్నారు. అదే వ్యవస్థీకృత నేరాల్లో అయితే 5-10 ఏళ్ల జైలు శిక్ష, రూ.కోటి వరకు జరిమానా ఉంది. ఈ శిక్షలు, జరిమానాలను భారీగా పెంచుతూ చట్టాన్ని సవరిస్తున్నారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలపై శుక్రవారం జరిగిన క్యాబినెట్ భేటీలో చర్చలు జరిపారు. అనంతరం ఈ ముసాయిదా బిల్లును క్యాబినెట్ ఆమోదించింది. ఇక, పేపర్ లీకులపై విచారణకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేస్తామని మోదీ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఢిల్లీ న్యాయస్థానంలో తొలి ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటవ్వగా.. మరో నాలుగింటిని త్వరలోనే ఏర్పాటు చేయనున్నారు. ఈ న్యాయస్థానాల పరిధిలో.. లీకులకు సంబంధించిన కేసుల విచారణను మూడు నెలల్లో పూర్తిచేసి దోషులకు శిక్ష విధించేలా బిల్లులో ప్రతిపాదనలు చేసినట్లు సమాచారం. వచ్చే వారం ఈ బిల్లును లోక్‌సభ ముందుకు తీసుకొచ్చే అవకాశం ఉంది. నీట్ పేపర్ లీక్‌ను వ్యతిరేకిస్తూ కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన ఆందోళన ఉధృతమైన నేపథ్యంలో కేంద్రం ఈ చర్యలకు ఉపక్రమించింది. లీకేజీ ఘటనలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షిస్తామని స్వయంగా ప్రధాని మోదీ గురువారం అర్ధరాత్రి ప్రత్యేక వీడియో విడుదల చేశారు. ఈ బిల్లును వీలైనంత త్వరగా ఆమోదించేందుకు ప్రయత్నిస్తామని ప్రధాని తెలిపారు.

# డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపేందుకు కఠిన నిబంధనలు

సీరియస్‌గా దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్రంలో మాదక ద్రవ్యాల నిరోధం, భద్రత కమిటీపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక సూచనలు చేశారు. విద్యా సంస్థల్లో డ్రగ్స్ నియంత్రణకు సంబంధించి ఆయా సంస్థల యాజమాన్యాలను బాధ్యులను చేయాలని స్పష్టం చేశారు. క్యాంపస్ లోపల డ్రగ్స్‌కు సంబంధించి ఏ ఘటనకైనా యాజమాన్యాన్నే బాధ్యులను చేయాలని సూచించారు. డ్రగ్స్ విషయంలో క్యాంపస్ బయట జరిగే యాక్టివిటీని గుర్తించి సమాచారాన్ని అందించే వ్యవస్థను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఉన్నాసంస్థలకు అధికారంతో పాటు బాధ్యతను అప్పగించాలని తెలంగాణ సీఎం పేర్కొన్నారు. విద్యార్థుల ప్రవర్తనలో మార్పులను గుర్తించేందుకు యాజమాన్యాలు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసుకునేలా చూడాలని అన్నారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం అందించేందుకు విద్యాసంస్థల ఆవరణలో టోల్ ఫ్రీ నెంబర్, ప్రత్యేక క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని ఉన్నతాధికారులకు స్పష్టం చేశారు. గుర్తించడం, మాన్పించడం, శిక్షించడం.. ఈ మూడు దశలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం తెలిపారు. డ్రగ్స్ స్వీకరించి పట్టుబడితే డీ-అడిక్షన్ సెంటర్‌కు తరలించాలని అన్నారు. తరచూ పట్టుబడితే కఠినంగా శిక్షించే అంశాన్ని కూడా పరిశీలించాలని సూచించారు. డ్రగ్స్ విషయంలో కఠినంగా వ్యవహరించేందుకు అవసరమైతే చట్టాన్ని రూపొందించే అంశంపై అధ్యయనం చేయాలని అధికారులకు తెలంగాణ సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

# కాక్రోచ్ ఆందోళనలకు బీఆర్ఎస్ సంఘీభావం

- కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే
- ఇందిరాపార్క్ ధర్నాలో కేటీఆర్ డిమాండ్

హైదరాబాద్,జూలై24 ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా నిరసన చేపట్టిన విద్యార్థులపై జరిగిన దాడులు అమానుషమని కేటీఆర్ పేర్కొన్నారు. యువత జవాబుదారీతనం కోరుతోందని.. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. యువతపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని పేర్కొన్నారు. ఈ మేరకు విద్యార్థులకు సంఘీభావం తెలుపుతూ హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద కేటీఆర్ నిరసన దీక్ష చేపట్టారు.

ఈ సందర్భంగా ఢిల్లీలో విద్యార్థులు, యువత పోరాటానికి బీఆర్ఎస్ తరఫున కేటీఆర్ సంఘీభావం ప్రకటించారు. 25 రోజులుగా ఢిల్లీలో పార్టీలకు అతీతంగా యువత పోరాడుతోందన్నారు. యువతపై జరుగుతున్న దాడులను దారుణమని తీవ్రంగా ఖండించారు. ఎవరితో పెట్టుకోకూడదో వారితోనే ప్రధాని మోదీ పెట్టుకున్నారని.. ఈ జనరేషన్ చావుకు, ఐటీ, ఈడీ సోదాలకు భయపడేది కాదన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోదీ.. మేక్ ఇన్ ఇండియా అదిగో లేక ఇన్ ఇండియా ఇవ్వరంటూ సెటైర్లు వేశారు. న్యాయం చేయాలని విద్యార్థులు అడుగుతున్నారని, వారికి అండగా నిలబడతామని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ప్రధాని మోదీపై కొట్లాడితే చోటాభాయ్‌కు ఎందుకు కోపం వస్తుందో అర్థం కావడం లేదని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ చురకలు అంటించారు. మోదీ అంటే రేవంత్‌కు ఎందుకంత భయమంటూ ప్రశ్నించారు. పాత కేసులు తోడుతారని సీఎం భయపడుతున్నారని ఎద్దేవా చేశారు. ఢిల్లీలో మోదీ ఇంటి ముందు రాహుల్ గాంధీ ధర్నా చేస్తే రేవంత్ ఎక్కడ ఉన్నారని కేటీఆర్ ప్రశ్నించారు. నీట్ పేపర్ లీక్‌పై ఆయన ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నలు సంధించారు. విద్యార్థులను కొడుతుంటే సీఎం ఎందుకు మౌనంగా ఉన్నారన్నారు. పేపర్ లీక్‌కు తనకు సంబంధం ఏంటని, యూత్ కాంగ్రెస్ వాళ్లకు బుద్ధి ఉందా? అంటూ మండిపడ్డారు. వాళ్లు దేశంలో ఏం జరిగినా.. కేసీఆర్, కేటీఆర్‌దే తప్పు అంటున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డికి నిద్రలో కూడా కేసీఆరే గుర్తు వస్తున్నారని కేటీఆర్ చురకలు అంటించారు. నీట్ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

# ఢిల్లీ ఆందోళన ముసుగులో అరాచక శక్తులు

హైదరాబాద్,జూలై24 ఢిల్లీలో జరిగిన ఆందోళనల్లో విద్యార్థుల ముసుగులో మతతత్వ, కమ్యూనిస్ట్ శక్తులు అరాచకం సృష్టించాయని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. అలాగే పార్లమెంట్‌పై దాడి చేసేందుకు కుట్ర కూడా చేశారని మండిపడ్డారు. అందులో భాగంగానే దేశ వ్యతిరేక నినాదాలు చేశారని ఆరోపించారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. పోలీసులు, జర్నలిస్టులపై దాడులతో పాటు అసభ్యంగా ప్రవర్తించారని వివరించారు. పోలీసుల తలలు పగిలినా ఎక్కడా ఫైరింగ్ చేయలేదని గుర్తు చేశారు. ఈ సమయంలో 118 మంది పోలీసులకు తీవ్ర గాయాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. విధి లేని పరిస్థితుల్లో అరాచక శక్తులపై తప్పనిసరిగా పోలీసులు లాఠీఛార్జ్ చేయాల్సి వచ్చిందని వివరించారు. నీట్ పేపర్ లీక్ వ్యవహారం లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు, తల్లిదండ్రుల భావోద్వేగాలతో ముడిపడిన అంశమని అన్నారు. అందుకే ఈ విషయంలో అందరికంటే ప్రధాని మోదీ ఎక్కువగా బాధపడుతున్నారని చెప్పారు. పేపర్ లీక్ చేసిన నిందితులకు కఠిన శిక్ష పడేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. సీబీఐ ఇప్పటికే 11 మంది ప్యాకర్లతో సహా 17 మందిని అరెస్ట్ చేశారని వివరించారు. విద్యార్థుల ఆందోళనను తాము అర్థం చేసుకున్నామని పేర్కొన్నారు. దీనిపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ క్షమాపణలు చెప్పారని అన్నారు. విద్యార్థుల విద్యా సంవత్సరం నష్టపోకుండా 40 రోజుల్లోనే నీట్ పరీక్షలు మళ్లీ నిర్వహించి.. వాటి ఫలితాలు కూడా ప్రకటించారని వివరించారు. పాకిస్తాన్ నుంచి సోషల్ మీడియా ద్వారా విష ప్రచారం చేస్తూ ఉద్రిక్తతలు సృష్టిస్తున్నారని అన్నారు. అందుకే ఆ దేశానికి చెందిన 480 సోషల్ మీడియా అకౌంట్లను కేంద్రం బ్లాక్ చేసిందని చెప్పారు. ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులను కోరుతున్నానని తెలిపారు. నీట్‌కు, ఆర్టికల్ 370 రద్దుకు సంబంధం ఏమిటి? నీట్‌కు, ఆజాద్ కాశ్మీర్‌కు సంబంధం ఏమిటి? నీట్‌కు బంగ్లాదేశ్, పాకిస్తాన్, నేపాల్, శ్రీలంకకు సంబంధం ఏమిటి? నీట్‌కు సనాతన ధర్మానికి, రాముడికి, సీతమ్మకు సంబంధమేమిటి? అని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ సందేహం వ్యక్తం చేశారు. విద్యార్థులెవరూ దేశ ద్రోహ నినాదాలు చేయబోరని పేర్కొన్నారు. డాక్టర్ కావాలనుకునే విద్యార్థులెవరూ రాళ్లు విసరరని పేర్కొన్నారు. లాఠీలు పట్టుకోరని, మహిళలపై అసభ్యంగా ప్రవర్తించరని అన్నారు. పార్లమెంట్‌లో ఎందుకు చర్చలకు సిద్ధంగా లేరంటూ విపక్షాలను ఆయన సూటిగా ప్రశ్నించారు. చర్చలతో రాద్ధాంతాలు చేసి రాజకీయం చేయడమే వాళ్ల లక్ష్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీట్ పేపర్ లీకై రెండు నెలలు దాటినా కాంగ్రెస్, ప్రతిపక్షాలు ఏనాడూ దీనిపై పెదవి విప్పలేదని చెప్పారు. కాక్రోచ్ పార్టీ ధర్నాలతో మొన్న సడెన్‌గా ప్రధాని నివాసాన్ని ముట్టడించేందుకు కాంగ్రెస్ కుట్ర చేసిందని ఆరోపించారు. నీట్ సమస్య పరిష్కారం, విద్యార్థుల భవిష్యత్తుపై ఇండియా కూటమికి ఆలోచనే లేదని చెప్పుకొచ్చారు. మోదీని దించి కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌ను ప్రధానిని చేయడమే వాళ్ల ఏకైక లక్ష్యమని అన్నారు. అందుకోసమే ప్రధాని, హోం, విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారని పేర్కొన్నారు. అయినా కాంగ్రెస్ చేస్తే సంసారం... ఇతరులు చేస్తే వ్యభిచారమా? అని విపక్ష తీరు పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పంజాబ్‌లో ఆప్ ప్రభుత్వ హయాంలో ప్లస్ 2 పేపర్ లీకైతే కేజ్రీవాల్ సారీ చెప్పారా? సీఎంతో రాజీనామా చేయించారా ? అని ఆ పార్టీ నేతలను ప్రశ్నించారు. కర్నాటకలో టెన్త్ క్లాస్, పీయూసీ పేపర్ లీకైతే సీఎంతో, విద్యాశాఖ మంత్రితో రాజీనామా చేయించారా? అని కాంగ్రెస్ నేతలను ఆయన నిలదీశారు. ఉత్తరప్రదేశ్‌లో ములాయం సింగ్, అఖిలేష్ యాదవ్ ప్రభుత్వ హయాంలో ఎన్నోసార్లు పేపర్ లీక్ అయ్యాయని గుర్తు చేశారు. మరి వారు రాజీనామా ఎందుకు చేయలేదంటూ విపక్షాలను బల్లగుద్ది ప్రశ్నించారు. పశ్చిమ బెంగాల్‌లో టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ పేపర్ లీకైతే నాటి సీఎం మమతా బెనర్జీ రాజీనామా చేశారా? అని ప్రశ్నించారు. కేరళలో ఎల్‌డీఎఫ్ పాలనలో స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల్లో భారీగా అవకతవకలు జరిగితే పినరయి విజయన్ ఎందుకు సీఎం పదవికి రాజీనామా చేయలేదని అన్నారు.

# సింగరేణి విస్తరణకు ప్రజా ప్రభుత్వం నిర్ణయం

బ్యాటరీ స్టోరేజ్ వ్యవస్థలు పెరిగితే, క్రమంగా థర్మల్ విద్యుత్ మరియు బొగ్గు వినియోగం తగ్గే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో సింగరేణి కేవలం బొగ్గు తవ్వకాలకే పరిమితం కాకుండా ప్రత్యామ్నాయాల వైపు చూడాలని చెప్పారు. కొత్తగూడెంలోని సింగరేణికి కార్యాలయంలో సింగరేణి, జెన్ కో ఉన్నతాధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పాల్గొని మాట్లాడారు. తెలంగాణకు సింగరేణి ఆత్మ వంటిది. 130 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ నిలదొక్కుకోవడానికి ప్రభుత్వం మద్దతుగా ఉంటుందని ఆయన అన్నారు. గతంలో ఉత్పత్తి రంగంలో సింగరేణిది ఏకఛత్రాధిపత్యం ఉండేదన్నారు. ఏ ధర నిర్ణయిస్తే, ఆ ధరకే వినియోగదారులు బొగ్గును కొనుగోలు చేసేవారని ఆ న్నారు. నేడు పరిస్థితి పూర్తిగా మారిపోయిందని చెప్పారు. ప్రైవేటీకరణ విపరీతంగా పెరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల బహిరంగ వేలం విధానాన్ని తీసుకురావడంతో అనేక ప్రైవేట్ సంస్థలు రంగంలోకి వచ్చాయని చెప్పారు. దీనితో ప్రభుత్వరంగ సంస్థలు ప్రైవేట్ వారితో పోటీపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రైవేట్ సంస్థలతో నాణ్యత, నిర్వహణా వ్యయాన్ని తగ్గించుకోవడం, ఉత్తమ సేవల్లో పోటీపడి సింగరేణి స్థానాన్ని నిలబెట్టుకోవాలని అన్నారు. సింగరేణి ఉత్పత్తి చేసే బొగ్గు నాణ్యత విషయంలో ఏమాత్రం అలసత్వం వహించకూడదని అన్నారు. తవ్వకాల సమయంలో బొగ్గులో మట్టి, రాళ్లు కలవకుండా కఠినంగా పర్యవేక్షించాలని అధికారులకు ఆయన సూచనలు చేశారు. బొగ్గు శుద్ధీకరణకు సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. వేర్వేరు గ్రేడ్ బొగ్గును సరైన నిష్పత్తిలో ÷-లబెండింగ్ చేసి వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును అందించాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి ముందుచూపు, సుదీర్ఘ ప్రణాళికలు లేకపోవడం వల్ల సింగరేణి.. వేలంలో పాల్గొని నూతన బొగ్గు బ్లాకులను పొందకలేక పోయిందని అన్నారు. భద్రాద్రి, యాదాద్రి వంటి థర్మల్ పవర్ ఎ÷-లాంట్ల నిర్మాణంలో సరైన ప్రణాళికలు రూపొందించలేదని అన్నారు. వాటికి అవసరమయ్యే బొగ్గు బ్లాకులను కేటాయించుకోవడంలో తీవ్ర నిర్లక్ష్యం వహించారని విమర్శించారు. ఒడిశాలోని నైని బ్లాక్, తాడిచర్ల-2 ప్రాజెక్టులపై ఉన్న భూసేకరణ, అటవీ అనుమతుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వేగవంతం చేసి పరిష్కరించిందని అన్నారు. సింగరేణి అనేది కేవలం ఒక వ్యాపార సంస్థ మాత్రమే కాదు, వేలాది మంది కార్మిక కుటుంబాల జీవితమని అన్నారు. సంస్థ లాభాల్లో ఉంటేనే కార్మికుల భవిష్యత్తు భద్రంగా ఉంటుందని అన్నారు. ప్రతి గని, మైన్ స్థాయిలో మేనేజ్‌మెంట్, కార్మిక సంఘాలు ప్రతి కార్మికుడితో ఓపెన్ చర్చలు ప్రారంభించాలని అన్నారు. సంస్థ మనుగడకు తీసుకోవాల్సిన చర్యలపై వారి నుంచి సలహాలు, సూచనలు స్వీకరించి అందరినీ భాగస్వాములను చేస్తూ ఒక యాక్షన్ ప్లాన్ రూపొందించాలన్నారు. రాబోయే 15 - 20 ఏళ్లలో ఇంధన రంగం విపరీతంగా మారబోతోందన్నారు.

## జనావాసాల్లోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

మొత్తం ప్రభుత్వమే భరించనుంది. తొలి దశలో 17 నియోజకవర్గాల్లో 7,680 ఫ్లాట్లు నిర్మించి ఇచ్చేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను వెంటనే గుర్తించి ఇళ్ల నిర్మాణానికి వినియోగించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న ఖాళీ ప్రభుత్వ భూములపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు దగ్గరగా ఉండే ప్రాంతాల్లోనే ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాలని పేర్కొన్నారు. పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖల పరిధిలో ఖాళీగా ఉన్న స్థలాలను గృహ నిర్మాణం కోసం వినియోగించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఖాళీ ప్రభుత్వ భూముల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నిరుపేదలకు నగరానికి చేరువలోనే గృహాల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రాజేంద్రనగర్, మహేశ్వరం, శేరిలింగంపల్లి, ఇబ్రహీంపట్నం, మల్కాజిగిరి, నాంపల్లి, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, కార్వాన్, బహదూర్‌పురా, అంబర్‌పేట్, కూకట్‌పల్లి, మేడ్చల్, కుత్బుల్లాపూర్, సనత్‌నగర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్, మలక్‌పేట్ నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించనున్నారు. ఈ నియోజకవర్గాల పరిధిలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సిజెపి ఆందోళనలపై ఎలాంటి పిటిషన్లు లేవు

న్యూఢిల్లీ,జూలై24 'చలో పార్లమెంట్' నిరసనల సందర్భంగా పోలీసుల తీరుపై అత్యవసర పిటిషన్ దాఖలు కాగా.. విచారణకు సుప్రీంకోర్టు తిరస్కరించిందన్న వార్తలను సీజేఐ జస్టిస్ సూర్య కాంత్ కొట్టిపారేశారు. అవన్నీ తప్పుడు కథనాలని పేర్కొన్నారు. కాక్రోచ్ జనతాపార్టీ (సీజేపీ) ఆందోళనలపై అసలు పిటిషనే దాఖలు కాలేదని అన్నారు. గత రెండు రోజులుగా మీడియా బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తోందని ఘాటుగా వ్యాఖ్యానించారు. అత్యవసర పిటిషన్‌ను సీజేఐ విచారణకు స్వీకరించలేదని తప్పుడు వార్తలు ప్రసారం చేస్తోందన్నారు. శుక్రవారం కోర్టు విచారణ ప్రారంభమైన తర్వాత న్యాయవాదులు తమ కేసులను అత్యవసరంగా స్వీకరించాలని విజ్ఞప్తి చేసిన సందర్భంగా సీజేఐ ఈ వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఉదయం 10 గంటల వరకు సీజేపీ ఆందోళనలకు సంబంధించి ఒక్క పిటిషన్ కూడా దాఖలు కాలేదు. ఈ అంశంపై విచారణ చేపట్టాలని ఎవరో ఒక లాయర్ మాత్రం విజ్ఞప్తి చేశారు. ఓ అభ్యర్థనను పిటిషన్‌గా ఎలా స్వీకరిస్తాం అని సీజేఐ అన్నారు. జులై 20న సీజేపీ చేపట్టిన చలో పార్లమెంట్ ఉద్రిక్తంగా మారిన నేపథ్యంలో అత్యవసరంగా విచారణ చేపట్టాలని న్యాయవాది నరేంద్ర మిశ్రా బుధవారం సుప్రీం కోర్టును అభ్యర్థించారు. పోలీసు దాడులకు సంబంధించి తన వద్ద వీడియో ఆధారాలు కూడా ఉన్నాయని చెప్పారు. ఆందోళనకారుల్లో ఎక్కువ మంది విద్యార్థులే ఉన్నారని, వారి కోసమైనా అత్యవసరంగా విచారణ చేపట్టాలని కోరారు. అయితే, సుప్రీం కోర్టు అందుకు తిరస్కరించినట్లు వార్తలు వచ్చాయి. కోర్టు సమయాన్ని వృథా చేయొద్దని, అలాగే పిటిషనర్ కూడా సమయం వృథా చేసుకోవద్దని సీజేఐ హితవు పలికినట్లు రాసుకొచ్చాయి. నిరసనకారులపై పోలీసు చర్యకు సంబంధించిన వీడియోల గురించి పిటిషనర్ తరఫు న్యాయవాది ప్రస్తావించగా..' మాకు వీడియోలు చూసే సమయం లేదు' అని సీజేఐ అన్నట్లు కూడా కథనాలు వెలువడ్డాయి. మరోవైపు, కోర్టు విచారణలకు సంబంధించిన ఆడియో, వీడియోలను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయడంపై సుప్రీం కోర్టు నిషేధం విధించింది. ఒక వేళ పోస్టు చేయాలనుకుంటే సుప్రీం కోర్టు లేదా హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్స్ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని ఆదేశించింది. కోర్టు కార్యకలాపాలను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయడం వల్ల దుర్వినియోగమవుతున్నాయని పిటిషనర్ తరఫు న్యాయవాది వికాస్ సింగ్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనికి సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కూడా అంగీకరించారు. నియంత్రణ ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశంపై పూర్తి వివరణ ఇవ్వాలని కేంద్రానికి సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. ముందస్తు చర్యల్లో భాగంగా నిషేధం విధిస్తున్నట్లు వెల్లడించింది.

## గ్లోబరీనా సంస్థ నిర్వాకంతో 28మంది బలి

- వారందరికి కేటీఆర్ 2 కోట్ల చొప్పున చెల్లించాలి
- బర్త్‌డే రోజునైనా అబద్ధాలు మాట్లడకుండా ఉండలేదు
- మీడియా సమావేశంలో మండిపడ్డ పిసిసి చీఫ్

హైదరాబాద్,జూలై24 బీఆర్ఎస్ హయాంలో గ్లోబరీనా సంస్థ విద్యార్థుల చావుకు కారణమైందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. 28 మంది విద్యార్థుల ప్రాణాలు పోయేందుకు ఆ సంస్థ కారణం కాదా? అని ప్రశ్నించారు. గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కనీసం బర్త్‌డే రోజైనా కేటీఆర్ అబద్ధాలు మాట్లాడకుండా ఉంటే మంచిదన్నారు. గ్లోబరీనా సంస్థ రిపోర్టును బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు బయటపెట్టలేదన్నారు. దీని వెనుక కేటీఆర్ హస్తం ఉన్నట్లు అనుమానాలు ఉన్నాయి. నీట్ పేపర్ లీకైన నెలన్నరకు ఆయన నిద్రలేచారని మహేశ్‌కుమార్‌గౌడ్ విమర్శించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు నాడైనా కేటీఆర్ నిజాలు మాట్లాడాలని సూచించారు. నల్ల చొక్కాలు వేసుకున్నంత మాత్రాన ప్రజలు నమ్మరన్నారు. కపట ప్రేమలు, నల్లచొక్కా డ్రామాలు నడవవని చెప్పుకొచ్చారు. 'రేవంత్ ఢిల్లీకి వెళ్తే ఏంటి? వెళ్లకపోతే ఏంటి?.. కొడంగల్‌లో నీకేం పని' అని అన్నారు. విద్యార్థుల ఉద్యమంపై కేసీఆర్ ఇప్పటిదాకా ఒక్క స్టేట్‌మెంట్ ఇవ్వలేదని విమర్శించారు. కేసీఆర్ ఎత్తేసిన ధర్నా చౌక్‌లో కేటీఆర్ ధర్నా చేశారని.. ధర్నా చేసే హక్కు ఆయనకు ఎక్కడిదని ప్రశ్నించారు. కేటీఆర్ ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాక ధర్నా చేస్తే బాగుంటుందని మహేష్ వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ హయాంలో చనిపోయిన ప్రతి ఒక్కరికీ బీఆర్ఎస్ అకౌంట్ నుంచి రూ.2 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 27 మంది విద్యార్థుల మరణానికి కారణం గ్లోబరీనా సంస్థ అని ఆరోపించారు. 2011లో జరిగిన గ్లోబరీనా అంశంలో నివేదిక ఎందుకు బయటపెట్టలేదని ప్రశ్నించారు. 'గ్లోబరీనాపై విచారణకు కేటీఆర్ ఫిర్యాదు చేయాలి. మాకు మేమూగా విచారణ చేస్తే కక్ష సాధింపు అంటారు' అని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో పేపర్ లీకులు అందరికీ తెలుసని అన్నారు. ఇసుక వ్యాపారంతో ఎంతోమంది చావులకు కారణం కేటీఆర్ అని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు వేర్వేరు కాదని.. రెండూ ఒకటే అనడానికి బలమైన కారణాలు ఉన్నాయని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు

## బెల్లంపల్లి గురుకుల ఫుడ్ పాయిజన్ ఘటన

**టీజీహెచ్ఆర్సీ సుమోటో కేసు**

హైదరాబాద్,జూలై 24 డా. జస్టిస్ షమీమ్ అక్తర్ అధ్యక్షతన ఉన్న తెలంగాణ మానవ హక్కుల కమిషన్ బాలికల గురుకులంలో ఫుడ్ పాయిజన్' వార్తను సుమోటోగా స్వీకరించింది. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలోని బీసీ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులు ఆహార విషబాధకు గురైన ఘటనపై సమగ్ర నివేదికను సమర్పించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్‌ను కమిషన్ ఆదేశించింది. ఈ కేసును నివేదిక కోసం ఆగస్ట్ 25కు వాయిదా వేసింది.

## పీజీ కళాశాల అధ్యాపకుడు బోనాల అనిల్‌కు పీహెచ్‌డీ ప్రదానం



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాల వాణిజ్య శాస్త్ర విభాగంలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న బోనాల అనిల్‌కు శాతవాహన యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టాను ప్రదానం చేసింది. "తెలంగాణలో ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల పనితీరు -- తులనాత్మక అధ్యయనం" అనే అంశంపై వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ డి. హరికాంత్ పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇనుగాల మనోహర్, అధ్యాపకులు డాక్టర్ సుధా, డాక్టర్ రవీందర్, డాక్టర్ రవి, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ అంబిక, డాక్టర్ రఘుపతి, శ్యాంప్రసాద్, జ్యోతి, విద్యార్థులు బోనాల అనిల్‌ను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విద్యా పరిశోధనలు చేపట్టి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలు.. స్కూల్ లో బుక్స్ పెన్నులపంపిణీ



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -24(అక్షరం న్యూస్) ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ చీటి సునీత వెంకటనర్సింగరావు ఆధ్వర్యంలో భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 50వ జన్మదినాన్ని పురస్కరించుకుని,కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు ఎలాంటి అంగు ఆర్భాటాలకు వెళ్లకుండా,ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు గూడూరు గ్రామ ప్రాథమిక పాఠశాల లొ విద్యార్థులకు అరటి పండ్లు, బుక్స్ పెన్నులు పంపిణీ చేశారుకేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని భగవంతుని కోరారు. ఈ కార్యక్రమం లో పార్టీ సీనియర్ నాయకులు ఎదునూరి శ్రీనివాస్ గారు.8వ వార్డు సభ్యుడు పుల్లూరి సంతోష్ ముస్తాబాద్ మండల పార్టీ యువ నాయకులు వంగూరి దిలీప్, పార్టీ నాయకులు. బత్తిని మహేష్. చెక్కపెల్లి వెంకటేష్. కోడూరి మనీష్. పుల్లూరి నవీన్. మెరుగు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## ఎన్టీపీసీలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టీపీసీ పట్టణంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. పట్టణ బీఆర్ఎస్ కమిటీ అధ్యక్షుడు ఈదునూరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో మేడిపల్లి సెంటర్‌లోని సాయి సేవా సమితి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కేటీఆర్ ఆయురారోగ్యాలు, ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం 200 మంది పేద విద్యార్థులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఈదునూరి శ్రీకాంత్ మాట్లాడుతూ, కేటీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, ఆయన జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో నిర్వహించడం పార్టీ సంప్రదాయమని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఈదునూరి పర్వతాలు, ప్యాక్స్ చైర్మన్ దర్నీ పోచం, వీరలాల్, ఒల్లాల మల్లేశం, ఒల్లాల కమలాకర్, మిట్టపల్లి అనిల్‌రావు, రంగు దుర్గాప్రసాద్ గౌడ్, కంది సతీష్, ఈదునూరి అశోక్, లంబు జగన్‌రెడ్డి, ఆకుల రాజారాం, జనగామ శంకర్, దొమ్మేటి శేఖర్, మేడి మహేష్, మేకల సరోజన, జాగంటి శాంతతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# సిని ఫక్కిలో తులంన్నర బంగారు ఆభరణం చోరీ

- **మాదారంలో ఘటన**



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)జూలై 24 : సిని ఫక్కిలో మహిళకు సంబంధించిన తులంన్నర బంగారు ఆభరణంను గుర్తు తెలియని యువతి చోరీ చేసి దర్జాగా ఆటోలో వెళ్లిపోయిన సంఘటన జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం మాదారంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు చోరీకి సంబంధించిన వివరాలను బాధితురాలు గుడి ప్రమీలను అడిగి తెలుసుకు న్నారు. పోలీసుల కథనం ప్రకారం.. మాదారం గ్రామానికి చెందిన గుడి ప్రమీల హైదరాబాద్ లో ఉంటున్న తన కూతురి దగ్గరకు వెళ్లి తిరిగి మాదారం వచ్చేందుకు తన మనువడు అభిలాష్ రెడ్డి ఉప్పల్ బస్టాండులో గురువారం మధ్యాహ్నం జనగామ బస్సు ఎక్కించాడు. అక్కడే జనగామ బస్సు ఎక్కిన సమారు 25 సంవత్సరాల వయస్సు కలిగి ఎర్ర రంగు పంజాబీ డ్రెస్సుతో పాటు ఎర్రటి చున్నీ వేసుకున్న గుర్తు తెలియని యువతి ప్రమీల చేతిలో ఉన్న సంచిని పట్టుకొని సహాయం చేసినట్లు నటించి పరిచయం చేసుకుంటూ... నువ్వు ఏ బస్టాండులో దిగాలి.. ఎక్కడికి పోవాలం టూ.. వివరాలను అడుగగా... ప్రమీల నేను జనగామ బస్ స్టేషన్ లో దిగాలి... అక్కడి నుండి రఘునాథపల్లికి పోవాలి... రఘునా థపల్లి నుండి ఆటోలో మాదారం పోవాలని చెప్పింది.. అన్ని వివరాలు తెలుసుకున్న గుర్తు తెలియని యువతి...నేను జనగామ లోనే దిగాలి... మాదారంలో నాకు ఒక్కరు రూ.30 వేలు ఇవ్వాలని నమ్మబలికింది. జనగామలో ప్రమీల బస్సు దిగగానే.. ఆ యువతి సైతం బస్సు దిగి... జనగామ నుండి హన్మకొండకు వెళ్ళే బస్సులో ఎక్కి ఇద్దరు రఘునాథపల్లిలో దిగి...రఘునాథపల్లిలో ఆటో ఎక్కి మాదారం చేరుకున్నారు. ఇద్దరు మాదారంలోని ప్రమీల ఇంటికి చురుకోగానే.. గుర్తు తెలియని యువతి తనకు డబ్బులు ఇచ్చే వారి ఇంటికి వెళ్లి వస్తానని చెప్పి... గ్రామంలో కొద్ది సేపు అటు.. ఇటు తిరిగి మళ్లీ ప్రమీల ఇంటికి చేరుకోని తనకు డబ్బులు ఇచ్చే వారి ఇంటికి తాళం వేసి ఉందని. ఈ రోజు రాత్రి మీ ఇంట్లోనే పడుకొని శనివారం డబ్బులు వసూలు చేసుకొని వెళ్తానని, వారు డబ్బులు ఇవ్వగానే నీకు రూ.2 వేలు ఇస్తానని నమ్మబలికింది. దీంతో ప్రమీల అన్నం వండిపెట్టి భోజనంవడ్డించింది.. గ్రామస్థులు కొందరు ఆమె ఎవరని ప్రమీలను ప్రశ్నించగా మా బంధువుల అమ్మాయని చెప్పింది. మెడలో సుమారు రెండు తులాల బంగారు గొలుసు, అలాగే హైదరాబాద్ నుండి రాగానే తన జాకెట్లో దాచుకున్న తులంన్నర బంగారు ఆభరణంను ఒక డబ్బాలో దాచి తన పక్కనే పెట్టుకున్న విషయాన్ని గుర్తించిన గుర్తు తెలియని యువతి ఆమె గాఢ నిద్రలో ఉన్నప్పుడు మెల్లిగా డబ్బా మూత తెరచి తులంన్నర బంగారు ఆభరణంను కాజేసీ ఎలాంటి అనుమానం రాకుండా తెల్లారే వరకు ప్రమీల పక్కనే పడుకుంది. ఉదయం లేచిన యువతి తనకు డబ్బులు ఇచ్చే వారి వద్దకు వెళ్లి వస్తానిచెప్పి మాదారం నుండి రఘునాథపల్లికి రూ.100కు ఆటో మాట్లాడుకొని బంగారు ఆభరణంతో ఉడాయించింది. ప్రమీల ఇంటి పక్కన ఉన్న వారు హైదరాబాద్ లోని ఆమె కూతురుకు ఫోన్ చేసి రాత్రి మీ బంధువులకు సంబంధించిన అమ్మాయిని మీ అమ్మ రాత్రి తీసుకవచ్చి పడుకోబెట్టుకుందని తెలుపగా...మాకు అలాంటి వారు ఎవ్వరు లేదని తెలుపడంతో అనుమానం వచ్చి... చుట్టుపక్కల వాళ్లు అసలు విషయం తెలుసుకోని డబ్బాలో ఉన్న తులంన్నర బంగారు అభరణం ఉందో.. లేదో..చూడగా ఆభరణం కనిపించకపోవడంతో ప్రమీల లబో దిబో మంటూ... నా బంగారు ఆభరణం కనిపించడంలేదంటూ రోదిస్తూ తెలిపింది. చోరీ జరిగిన విషయాన్ని పోలీసులకు సమాచారం ఇవ్వగా ఏఎస్ ఐ కట్టమల్లు సంఘటన స్తలానికి చేరుకొని వివరాలను సేకరించారు. బాధితురాలి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

## కేటీఆర్ జన్మదినం సందర్భంగా రామగుండంలో రోజంతా సేవా కార్యక్రమాలు..





- **రక్తదానం, అన్నదానం, పండ్ల పంపిణీ, విద్యార్థులకు బ్యాగుల అందజేత**

జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 24 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

తెలంగాణ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా, ప్రజాసేవనే ధ్యేయంగా అనునిత్యం శ్రమిస్తున్న నాయకుడు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు (కేటీఆర్) అని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఆపదలో ఉన్నవారికి ఆపన్నహస్తంగా, అభాగ్యులకు కొండంత అండగా నిలుస్తున్న కేటీఆర్‌కు తెలంగాణ సమాజం అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. కేటీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో రోజంతా పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కోరుకంటి చందర్, రామగుండం నియోజకవర్గాన్ని ఐటీ రంగంలో అభివృద్ధి చేయాలనే దూరదృష్టితో ఐటీ పార్క్ ఏర్పాటు కోసం కేటీఆర్ కృషి చేశారని గుర్తు చేశారు. అయితే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఐటీ పార్క్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. రామగుండం నగర అభివృద్ధికి రూ.100 కోట్ల నిధులు మంజూరు చేసిన నాయకుడు కూడా కేటీఆర్‌నే అని కొనియాడారు.

కేటీఆర్ జన్మదిన వేడుకల్లో భాగంగా ఉదయం జవహర్‌లాల్‌నగర్ దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు నాటారు. అనంతరం విజయమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. చౌరస్తా పార్టీ కార్యాలయంలో డయాలసిస్ రోగులకు ఆర్థిక సహాయం అందజేసి మొక్కలు నాటారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడంతో పాటు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం అమ్మ పరివార్ ఆశ్రమం, ఈశ్వర కృప ఆశ్రమం, తబిత ఆశ్రమాల్లో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించి వృద్ధులు, నిరాశ్రయులకు భోజనాలు వడ్డించారు. వివిధ సేవా కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమాల్లో కౌశిక్ హరి, పీటీ స్వామి, నడిపెల్లి మురళీధర్ రావు, మూల విజయారెడ్డి, మిర్యాల రాజిరెడ్డి, మేకల సమ్మయ్య యాదవ్, కర్క పద్మజ, తోకల రమేష్, మెతుకు దేవరాజ్, నూతి తిరుపతి, బొడ్డుపెల్లి శ్రీనివాస్, ఈదునూరి పర్వతాలు, కృష్ణవేణి, ఈదునూరి శ్రీకాంత్, కిరణ్ జి, చింటూ, దొమ్మేటి వాసు, కనుకరాజు, సాజీదా, పద్మ, కర్రావుల రామరాజు, కోల సంతోష్, మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఓసీపీ-3 లో ఘనంగా దుర్గామాత బోనాల మహోత్సవం





జ్యోతి నగర్ ఎన్టిపిసి, జూలై 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:

తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ఓసీపీ-3 ఎనిమిదో కాలనీలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆషాఢ శుద్ధ దశమి సందర్భంగా కృషి భవన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దుర్గామాత బోనాల మహోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామగుండం శాసనసభ్యుడు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు నగర మేయర్ మహంకాళి స్వామి మహోత్సవానికి హాజరై దుర్గామాత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కాలనీ అధ్యక్షుడు గుండేటి రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముస్తఫా, శంకర్ నాయక్, రాములు, కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ఇన్‌చార్జులు, వివిధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు, కాలనీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తుల జైజైధ్వానాలు, సాంప్రదాయ బోనాలు, సాంస్కృతిక వాతావరణం మధ్య మహోత్సవం వైభవంగా సాగింది.

## ముస్తాబాద్ లో బంద్ విజయవంతం




రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -24(అక్షరం న్యూస్ )

నీట్ ప్రశ్న పత్రం లీక్, ఢిల్లీలో విద్యార్థుల పైన అమానుషంగా లాఠీ ఛార్జి చేయడం విద్యా వ్యవస్థ పైన కేంద్ర ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ ముస్తాబాద్ మండల కేంద్రంలో ఎన్ ఎస్ యూ ఐ ఆధ్వర్యంలో వివిధ కళాశాలలో పాఠశాల ల బంద్ విజయవంతం అయింది ఈ సందర్భంగా ఎన్ ఎస్ యూ ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ మీడిదొడ్డి భాను కుమార్ ఎన్ ఎస్ యూ ఐ నాయకులు దుద్దెడ భాను, యూత్ కాంగ్రెస్ రంజాన్ నరేష్ లు మాట్లాడుతూ నీట్ పరీక్ష లీకేజీ సందర్భంగా ఢిల్లీలో నిరసన తెలుపుతున్న విద్యార్థి యువతులపై పోలీసు వాళ్ళ లాఠీచార్జి చేయడాన్ని ఖండించారు. విద్యార్థులపై లాఠీచార్జి చేయడం సరైన పద్ధతి కాదని, విద్యార్థులు శాంతియుత నిరసన తెలుపుతున్న వారిపై పోలీసులు అప్రజాస్వామిక బద్ధమని అన్నారు.నీట్ పేపర్ లీకేజీ తో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్ గందరగోళంగా మారిందన్నారు

అదేవిధంగా నీట్ పేపర్ లీకేజ్ పై

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని .నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ని వెంటనే రద్దు చేయాలని .ఢిల్లీలో ఆందోళన చేస్తున్న విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌పై పారదర్శక విచారణ జరగాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యూ ఐ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు




## కేటీఆర్ జన్మదినం సందర్భంగా మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ



జ్యోతి నగర్ ఎన్టిపిసి, జూలై 24:

పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గంలోని గోదావరిఖని ఇంద్రానగర్ 46వ డివిజన్‌లోని లక్ష్మీ శ్రీనివాస ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని మహిళలకు స్వయం ఉపాధి కోసం ఐదు కుట్టు మిషన్లను అదృష్ట ఎంపిక ద్వారా పంపిణీ చేశారు.విదేశాల్లో నివసిస్తున్న చిలుముల సత్యమూర్తి, గొట్టెముక్కుల సతీష్ రెడ్డి, చిలుముల రామ్మూర్తి సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమం అంబేద్కర్ సంఘం 46వ డివిజన్ అధ్యక్షుడు పొన్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది.అదృష్ట ఎంపికలో గాడి మరియా, గుండు సునీత, బొంత శివాని, రేష్మిక నాయక్, ఉమ్మగారి శిరీషలకు కుట్టు మిషన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది మహిళలు, డివిజన్ యువకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంఆర్‌పీఎస్ కార్పొరేషన్ నాయకుడు గాడి మస్తాన్, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర నాయకుడు జెల్లంపల్లి శ్రీనివాస్, కాంపల్లి ఉమాశంకర్, మున్సిపల్ సర్వేయర్ సంటి నాగేష్ పాల్గొన్నారు. కార్యక్రమం నిర్వహణకు కొంగర సందీప్ సూర్య, పొన్నాల గోపి శివ, ఎస్ నిరంజన్, గాడి సురేష్, ముల్కల నరేష్, కాజీపేట సతీష్, జే వికాస్, ఎస్ విశ్వతేజ, నల్లాల అజయ్, ఎస్ భరత్, చల్ల చింటూ, జోగు చింటూ, సునోని అభి, కె సృజన్, జే వివేక్, ఆవుల సన్నీ యువకులు సహకరించారు.



# నీట్ పేపర్ లీకేజీపై కేంద్ర విద్యాశాఖ మంత్రిని తొలగించాలి







- **విద్యార్థి, యువజన సంఘాల డిమాండ్**

జ్యోతి నగర్ ఎన్టిపిసి, జూలై 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: నీట్ పరీక్ష పత్రాల లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను వెంటనే పదవి నుంచి తొలగించాలని ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌యూఐ, డీవైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా పిలుపునిచ్చిన విద్యాసంస్థల బంద్‌కు గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో విశేష స్పందన లభించిందని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి బైరిమల దుర్గాప్రసాద్, డీవైఎఫ్ఐ నాయకుడు కొంటు సాగర్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నీట్, కేంద్ర మాధ్యమిక విద్యా మండలి, ఇతర కేంద్ర ప్రభుత్వ నియామక పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీలు వరుసగా జరుగుతున్నాయని ఆరోపించారు. దీంతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అనిశ్చితిలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.నీట్ పేపర్ లీకేజీపై దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత ఆందోళనలు చేపట్టి కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ ప్రధానమంత్రి ఇప్పటివరకు స్పందించకపోవడం బాధాకరమన్నారు. దేశ రాజధానిలోని జంతర్‌మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన చేపట్టిన విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సమయంలో నీట్ పేపర్ లీకేజీ అంశంపై తెలంగాణకు చెందిన భారతీయ జనతా పార్టీ ఎంపీలు స్పందించకపోవడం గమనార్హమని పేర్కొన్నారు. నీట్ పేపర్ లీకేజీ కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం ప్రకటించాలని, నిరసన తెలిపిన విద్యార్థులపై బలప్రయోగం చేసిన పోలీసు అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జాతీయ పరీక్షల సంస్థను రద్దు చేసి, నీట్ పరీక్ష నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వాలకే అప్పగించాలని, వి.బి.ఎస్.ఏ. చట్టాన్ని రద్దు చేయాలని, ధర్మేంద్ర ప్రధాన్‌ను వెంటనే పదవి నుంచి తొలగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా విద్యార్థి, యువజన సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఆర్నకొండ సాయి ఆజాద్, తడిగొప్పుల అనుప్ సాయి, అభి, గోడిసెల ప్రణీత్, డీవైఎఫ్ఐ నాయకుడు ముగిలిచర్ల సురేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు సత్య, విష్ణు, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలకుంట రాజేశం చొరవతో వడ్డెర కాలనీలో విద్యుత్ స్తంభాల సమస్యకు పరిష్కారం





జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

మండల కేంద్రంలోని వడ్డెర కాలనీలో ప్రమాదకరంగా మారిన శిథిలావస్థ విద్యుత్ స్తంభాల సమస్య పరిష్కార దిశగా కీలక ముందడుగు పడింది. స్థానిక నాయకుడు ఆలకుంట రాజేశం చొరవతో ఈ సమస్యపై సంబంధిత అధికారులు స్పందించారు.గురువారం ఆలకుంట రాజేశం, దొబ్బల తరుణ్‌తో కలిసి రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్‌ను కలిసి వడ్డెర కాలనీలో శిథిలావస్థకు చేరుకున్న విద్యుత్ స్తంభాల వల్ల ప్రజలకు ఎదురవుతున్న ప్రమాదాన్ని వివరించి వినతిపత్రం అందజేశారు.విషయంపై స్పందించిన ఎమ్మెల్యే వెంటనే అంతర్గాం విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్‌తో మాట్లాడి కాలనీని పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు శుక్రవారం విద్యుత్ శాఖ అధికారులు వడ్డెర కాలనీని సందర్శించి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను పరిశీలించారు. దెబ్బతిన్న స్తంభాల స్థానంలో త్వరలోనే కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు.సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు ప్రారంభించడంతో కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు. తమ సమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్‌కు, సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఆలకుంట రాజేశం, దొబ్బల తరుణ్‌లకు, అలాగే విద్యుత్ శాఖ అధికారులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## హెల్మెట్ మీ ప్రాణాలకు రక్షణ కవచం...

# ప్రతి ప్రయాణంలో తప్పనిసరిగా ధరించండి





జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమిషనరేట్,పెద్దపల్లి జోన్,గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీ చౌరస్తాలో గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి,ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం ద్విచక్ర వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు, ముఖ్యంగా హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ,ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు జరిమానాలు విధించడమే లక్ష్యంగా పనిచేయడం లేదని, ప్రతి ఒక్కరి ప్రాణాలను కాపాడడమే పోలీసుల ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ఇంటి నుంచి ద్విచక్ర వాహనంపై బయటకు వచ్చే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,అలాగే కార్లు,ఇతర నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు.సామాజిక మాధ్యమాల్లో లేదా ఇతర మార్గాల్లో "గల్లీ ల్లో తిరిగితే హెల్మెట్ అవసరం లేదు", "చిన్న దూరానికి వెళ్తే హెల్మెట్ పెట్టుకోనవసరం లేదు" వంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రమాదం ఎక్కడ, ఎప్పుడు జరుగుతుందో ఎవరూ చెప్పలేరని,చిన్న దూరం ప్రయాణం లోనూ ప్రాణాంతక ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు.హెల్మెట్ ధరించకపోవడం వల్ల జరిగే ప్రమాదాల్లో తలకు తీవ్రగాయాలు కావడంతో పాటు ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు.ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాలను ఉదాహరణగా ప్రస్తావిస్తూ,నిర్లక్ష్యం వల్ల కుటుంబాలు తీవ్ర విషాదంలో మునిగిపోతున్నాయనన్నారు.ట్రాఫిక్ నిబంధనలు నగరంలోని ప్రధాన రహదారులకే కాకుండా ప్రతి రహదారి,ప్రతి వీధిలో సమానంగా అమలులో ఉంటాయని స్పష్టం చేశారు.జరిమానాల భయంతో అయినా హెల్మెట్ ధరించే అలవాటు చేసుకుంటే చివరకు అదే వారి ప్రాణాలను కాపాడుతుందని తెలిపారు.పాల ప్యాకెట్ తీసుకురావడానికి, సమీప దుకాణానికి వెళ్లడానికి లేదా చిన్న పని కోసం మాత్రమే వెళ్తున్నామని భావించి హెల్మెట్ ధరించకుండా ప్రయాణించ వద్దని సూచించారు.ప్రతి ప్రయాణంలో హెల్మెట్ ధరించడం వ్యక్తిగత భద్రతతో పాటు కుటుంబ సభ్యుల భవిష్యత్తుకు కూడా రక్షణగా నిలుస్తుందని అన్నారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి,హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగాన్ని జీవితంలో భాగంగా చేసుకోవాలి.ప్రజల ప్రాణాలను కాపాడటమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రామగుండం రైల్వే స్టేషన్ తనిఖీ సందర్భంగా డీఆర్ఎంకు వినతిపత్రం



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 24 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

రామగుండం రైల్వే స్టేషన్‌ను తనిఖీ చేసిన దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ గోపాలకృష్ణన్‌ను డివిజనల్ రైల్వే సభ్యుడు అనుమాస శ్రీనివాస్ జీన్స్ మర్యాదపూర్వకంగా కలిసి పలు ప్రజా సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామగుండం రైల్వే స్టేషన్‌లో మరిన్ని సూపర్‌ఫాస్ట్ రైళ్లకు నిలుపుదల కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రవీంద్రఖని, కొలనూరు రైల్వే స్టేషన్లలో కాజీపేట--బల్లార్షా ప్యాసింజర్ ఎక్స్‌ప్రెస్ (17035/17036), అండమాన్ ఎక్స్‌ప్రెస్ (16031/16032) రైళ్లకు కూడా స్టాపేజ్ మంజూరు చేయాలని కోరారు. ఈ రైళ్లకు నిలుపుదల కల్పిస్తే రామగుండం పారిశ్రామిక ప్రాంతంతో పాటు రవీంద్రఖని, కొలనూరు, పరిసర గ్రామాల ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు, వ్యాపారులకు ప్రయాణ సౌకర్యం మరింత మెరుగుపడుతుందని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన అమలు చేయాలని డివిజనల్ రైల్వే మేనేజర్‌ను కోరారు.

## రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తూ నల్ల రిబ్బన్లతో శాంతియుత నిరసన




రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -24(అక్షరం న్యూస్ )

ఢిల్లీ లో జంతర్ మంతర్ వద్ద శాంతి యుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపైన, పోలీసులు లాఠీ ఛార్జి చేయడాన్ని నిరసిస్తూ. విద్యార్థుల కు మద్దతుగా నిలిచిన అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్ట్ కు నిరసన గా ముస్తాబాద్ మండల కేంద్ర ములో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గజ్జెల రాజు ఆధ్వర్యంలో నల్ల రిబ్బన్లు ధరించి శాంతి యుత నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా గజ్జెల రాజు మాట్లాడుతూ నీట్ పరీక్ష పేపర్ లీకేజ్‌కు బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్.చేశారు దేశవ్యాప్తంగా నిరసనలు జరుగుతున్నా ప్రధాని మోదీ, అమిత్ షా స్పందించడం లేదని విమర్శించారు.ప్రజాస్వామ్య దేశంలో ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కే విధంగా అరెస్టులకు పాల్పడటం తగదన్నారు. భిన్నాభిప్రాయాలను గౌరవించడం ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభమని, ప్రజాస్వామ్య హక్కులను అణచివేసే చర్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా విద్యార్థుల్లో తీవ్ర ఆందోళనకు కారణమైన నీట్ ప్రశ్నపత్రం లీకేజీ ఘటనపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సమగ్ర, పారదర్శక విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కొండం రాజిరెడ్డి, జిల్లా నాయకులు ఏళ్ళ బాల్ రెడ్డి, ఎల్లాగౌడ్ శ్రీనివాస్ మండల కాంగ్రెస్ నాయకులు ఆత్మ కమిటీ డైరెక్టర్లు,మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి, సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు..

## ఢిల్లీలో విద్యార్థులకు సంఘీభావంగా ఇందిరా పార్క్ ధర్నా కు తరలిన బీ ఆర్ ఎస్ పార్టీ, యూత్, విద్యార్థి నాయకులు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -24(అక్షరం న్యూస్ )

ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన పోలీసు చర్యలను తీవ్రంగా ఖండిస్తూ బీఆర్ఎస్ పార్టీ యూత్, విద్యార్థి ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న,ధర్నా కార్యక్రమం కు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరుకాబోతున్న ఈ కార్యక్రమానికి ముస్తాబాద్ మండలం బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు.. తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విద్యార్థుల గొంతు నొక్కేయడం ఆపాలని, నీట్ పేపర్ లీకేజీలపై బాధ్యులైన కేంద్ర మంత్రులు స్పందించాలని డిమాండ్ చేశారు.తరలివెల్లిన వారిలో యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి, మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు చిగురు నరేష్, రాష్ట్ర నాయకులు మెంగని మనోహర్, బైతి నవీన్, ధోనుకుల కరుణాకర్, పడిగే ఆంజనేయులు, నరేష్, సతీష్, మిడిదొడ్డి యాదగిరి, అంజి, నర్సింలు, వెంకటేష్, కోడె శ్రీను, బద్ద వెంకన్న, మహేందర్, వెంకటేష్, శేఖర్ తదితరులు.వెళ్లారు.




## అర్హుల పేర్లు జాబితాలో ఉండేలా చూడాలి బీజేపీ

# తెలంగాణా రాష్ట్ర ఎస్ ఐ ఆర్ కన్వీనర్ అంటోని రెడ్డి






రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -24(అక్షరం న్యూస్ )

కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ఓటర్ల జాబితా సమగ్ర ప్రత్యేక సవరణ(సర్) ఎన్యూమరేషన్ ఫారాల పంపిని లో అర్హులైన ప్రతి ఓటరు పేరు ఉండేలా క్షేత్ర స్థాయిలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు చూడాలని బీజేపీ తెలంగాణా రాష్ట్ర ఎస్ ఐ ఆర్ కన్వీనర్ అంటోని రెడ్డి అన్నారుముస్తాబాద్ మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ మండల పార్టీ కార్యాలయంలో బీజేపీ మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి కుమార్ అధ్యక్షతన, ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ కార్యక్రమానికి సంబంధించి మండల స్థాయి సమీక్ష సమావేశం ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన హక్కు అని పేర్కొన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు అత్యంత బాధ్యతతో నిర్వహించాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, మరణించిన వారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి పేర్ల తొలగింపు, తప్పుల సవరణ, చిరునామా మార్పులు, కొత్త ఓటర్ల నమోదు వంటి అంశాలపై బూత్ స్థాయిలో ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.అనంతరం మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి కుమార్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సంస్థాగత బలోపేతానికి బూత్ స్థాయి కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. రాష్ట్ర పార్టీ ఇచ్చిన లక్ష్యాలను ప్రతి మండలంలో సమర్థవంతంగా అమలు చేసి, ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి మాట్లాడుతూ మండలం లో జరుగుతున్న ఎస్ ఐ ఆర్ కార్యక్రమ పురోగతిపై సమగ్ర నివేదికను వివరించారు. ప్రతి మండలంలోని పరిస్థితులను సమీక్షిస్తూ, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై తొలి సభ్యులు, బీ ఎల్ ఏ -2లతో చర్చించారు. బూత్‌ల వారీగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించి నిర్ణీత గడువులోపు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సూచించారు..

ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శులు ఎదునూరి గోపి,బుచ్చెల్లి మహేశ్వరి లు, ఉప సర్పంచ్ లు కోలా కృష్ణా, గాడిచర్ల శ్రీనివాస్, శక్తి కేంద్ర ఇంచార్జి లు బాధ నరేష్, బెదుర ప్రశాంత్, వరి వెంకటేష్ సర్దని నందం, కార్తీక్ రెడ్డి, భగత్, యాదగిరి, రాయం రాజు దీటి సత్తయ్య, పద్మ, అజయ్, వినయ్, చంద్రశేఖర్, పెంటం నరేష్, పద్మ, బుచ్చిరెడ్డి, మహేందర్, తిరుపతి, ప్రశాంత్, శ్రీకాంత్ గణేప్రఘుపతి, సునీల్, శ్యామ్,సత్యం ఎల్లం,బీ ఎల్ ఏ -2లు, బూత్ అధ్యక్షులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ హెచ్ఆర్ డీజీఎంగా రమ్యా జయరాజ్ బాధ్యతల స్వీకరణ



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టీపీసీలో హెచ్ఆర్ డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన రమ్యా జయరాజ్‌ను భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) తెలంగాణ రాష్ట్ర కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బీఎంఎస్ అధికార ప్రతినిధి ఎన్. సాగర్ రాజ్ ఆధ్వర్యంలో నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీదండపాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గొల్లూరి పురుషోత్తం, నాయకులు తిరుపతి రెడ్డి, అగ్గు అజయ్, దాసరి రాజ్‌కుమార్, మంద శ్రీనివాస్, ఆలుగొండ అనిల్ పాల్గొన్నారు.

## నేరేడుచర్లలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు.. అన్నదానం...



సూర్యాపేట । నేరేడుచర్ల, జూలై 24:అక్షరం న్యూస్

నేరేడుచర్ల మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల శాఖల ఆధ్వర్యంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా, నీట్ పరీక్ష పేపర్ లీకేజీ ఘటన నేపథ్యంలో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థులకు నివాళిగా రెండు నిమిషాల మౌనం పాటించారు. ఢిల్లీలో నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులకు సంఘీభావంగా మద్దతు ప్రకటిస్తూ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు చిన్నబోయిన సైదులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరు సైదులు, మండల ప్రధాన కార్యదర్శి ఎల్లబోయిన లింగయ్య, మొదటి వార్డు కౌన్సిలర్ రవి, మాజీ గ్రంథాలయ చైర్మన్ గుర్రం మార్కండేయ, యశోద రాములు, పోకబత్తిని శేఖర్, మాజీ సర్పంచ్ నన్నేపంగ లక్ష్మి, ఎంపీటీసీ గురవయ్య, మస్కుల సుదర్శన్, సుమో శ్రీను, చిట్యాల శ్రీను, ఖైరున్ బీ, శ్వేత, ఇంజమూరి శ్రీను, పోలగాని భరత్, సైదిరెడ్డి, ఎల్ఐసీ యాదగిరి, రాపోలు నవీన్, సుందరయ్య, పోరెడ్డి సోమిరెడ్డి, నాదెండ్ల వెంకటేశ్వరరావు, నాగరాజు, రవీందర్‌రావు, రవీందర్, కాశీతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన మున్సిపాలిటీ



సూర్యాపేట । నేరేడుచర్ల,/ జూలై 24:అక్షరం న్యూస్

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని ఏడు వార్డుల్లో వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలు (రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్--ఆర్‌డబ్ల్యూహెచ్‌ఎస్) ఏర్పాటుకు మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. హైదరాబాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు.గార్బేజ్ కమ్యూనిటీ డ్రైడే--ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పరిధిలోని ఎంపిక చేసిన ఏడు వార్డుల్లో ఈ నిర్మాణాలు ఏర్పాటు చేయనున్నారు. వర్షపు నీటిని భూగర్భ జలాల్లోకి ఇంకేలా చేసి,




భూగర్భ జలమట్టాన్ని పెంచడం, నీటి కొరతను నివారించడం, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు.ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం, వర్షపు నీటిని వృథా కాకుండా భూమిలోకి ఇంకేలా ప్రత్యేక నిర్మాణాలు ఏర్పాటు చేయడం ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. ప్రజలు ఈ కార్యక్రమానికి సహకరించి వర్షపు నీటి సంరక్షణలో భాగస్వాములు కావాలని మున్సిపల్ అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గార్బేజ్ కమ్యూనిటీ డ్రైడే చైర్మన్ నాగరాజు, గార్బేజ్ మేనేజర్ విజయ్ యాకూబ్ పాషా, మున్సిపల్ అధికారులు, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## నాణ్యమైన వైద్య సేవలతో ప్రజల మన్ననలు పొందాలి..



సూర్యాపేట టౌన్ జులై 24 అక్షరం న్యూస్

ప్రజలకు నాణ్యమైన వైద్య నిర్ధారణ సేవలను అందుబాటు ధరల్లో అందిస్తూ రాయల్ స్కానింగ్ సెంటర్ వినియోగదారుల మన్ననలు పొందాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది ఆకాంక్షించారు. శుక్రవారం జిల్లా కేంద్రం విద్యానగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన రాయల్ స్కానింగ్ సెంటర్‌ను వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ, వైద్య రంగంలో సకాలంలో, కచ్చితమైన వ్యాధి నిర్ధారణ అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన స్కానింగ్, డయాగ్నస్టిక్ సేవలు సూర్యాపేట ప్రజలకు మరింత చేరువ కావడం అభినందనీయమన్నారు. వైద్య సేవలను కేవలం వ్యాపార కోణంలో కాకుండా సేవా దృక్పథంతో అందించాలని, సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండేలా నాణ్యమైన సేవలు అందించాలని నిర్వాహకులకు సూచించారు. రోగులతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ, నమ్మకమైన సేవల ద్వారా ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకోవాలని అన్నారు.

సూర్యాపేట జిల్లా కేంద్రంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో మెరుగైన వైద్య, ఆరోగ్య సదుపాయాలు మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే వైద్య సంస్థలు, సేవా సంస్థలు మరిన్ని ఏర్పాటవ్వాలని ఆకాంక్షించారు. అనంతరం రాయల్ స్కానింగ్ సెంటర్ నిర్వాహకులకు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేస్తూ, నాణ్యత, నమ్మకం, సేవా దృక్పథమే సంస్థకు మంచి పేరు తీసుకొస్తాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వైద్యులు, రాయల్ స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు, సిబ్బంది, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు.. గిఫ్ట్ ఏ స్మైల్ కింద గొడుగులు అందజేత




రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -24(అక్షరం న్యూస్ )

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కల్వకుంట్ల తారక రామారావు 50వ జన్మదిన వేడుకలు శుక్రవారం ముస్తాబాద్ మండల కేంద్రం లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక శివ కేశవ ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ముస్తాబాద్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు కేటీఆర్ జన్మదిన సందర్భంగా గిఫ్ట్ఏ స్మైల్ లో భాగంగా చిరు వ్యాపారులకు గొడుగుల మాజీ ఎంపీపీ మాజీ ఏఎంసి చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్ అందచేసారు. ఈ సందర్భంగా కేటీఆర్ రాష్ట్ర అభివృద్ధి కోసం చేసిన సేవలను నాయకులు కొనియాడారు. దేవుని ఆశీస్సులతో నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని భగవంతుని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



# పక్కాగా ఓటరు జాబితా



- జిల్లాలో 92.69 శాతం పూర్తయిన డిజిటలైజేషన్
- తప్పుల్లేని జాబితా రూపకల్పనే లక్ష్యం
- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట టౌన్ జూలై 24:(అక్షరం న్యూస్ )

జిల్లాలో ఓటరు జాబితా ప్రక్షాళన ప్రక్రియ శరవేగంగా సాగుతోందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితాను పారదర్శకమైన, తప్పుల్లేని ఓటరు జాబితాను రూపొందించడమే లక్ష్యంగా యంత్రాంగం పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా, డిజిటలైజేషన్ పురోగతిపై ఆయన పత్రిక ప్రకటనలో పలు అంశాలను వెల్లడించారు.

### 92.69 శాతం డిజిటలైజేషన్ పూర్తి

జిల్లా వ్యాప్తంగా సర్ ప్రక్రియ ఓటర్ల వివరాలను ఆన్‌లైన్ చేసే డిజిటలైజేషన్ ప్రక్రియ చివరి దశకు చేరుకుందని కలెక్టర్ వివరించారు. జిల్లాలో మొత్తం 10,08,252 మంది ఓటర్లు ఉండగా, ఇప్పటివరకు 9,34,581 మంది ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ పూర్తయిందని తెలిపారు. అంటే దాదాపు 92.69 శాతం పని పూర్తయిందని, మిగిలిన 73,671 మంది ఓటర్ల డేటాను కూడా త్వరలోనే సిస్టమ్‌లో అప్‌లోడ్ చేస్తామని వెల్లడించారు. క్షేత్రస్థాయిలో బీఎల్వోలు ఓటరు జాబితాలో ప్రతి ఒక్కరి వివరాలు సరిగ్గా ఉండేలా చూసేందుకు క్షేత్రస్థాయిలో పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 1,205 పోలింగ్ కేంద్రాలకు గానూ,ప్రతి బీఎల్వో తమ పరిధిలోని ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సరిచూస్తున్నారని, కొత్త ఓటర్ల నమోదుతో పాటు చనిపోయిన వారు, శాశ్వతంగా ఇళ్లు మారిన వారి వివరాలను ఒకటి కంటే ఎక్కువ చోటూ ఓటు ఉన్నవారిని ఎప్పటికప్పుడు గుర్తించి నమోదు చేస్తున్నారని వివరించారు.

### అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు

18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. డిజిటలైజేషన్ ప్రక్రియ ద్వారా ఓటరు కార్డుల్లో తప్పులు దొర్లకుండా, డూప్లికేట్ ఓట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. సాంకేతికతను ఉపయోగించుకుని ఎన్నికల ప్రక్రియను మరింత సులభతరం చేస్తున్నామని మొత్తం ఓటర్లు: 10,08,252

డిజిటలైజేషన్ అయిన వారు: 9,34,581

ఇంకా కావాల్సిన వారు: 73,671

డిజిటలైజేషన్ శాతం: 92.69 %

బీఎల్వోలు,పోలింగ్ బూతులు: 1,205 ఈ సందర్భంగా వెల్లడించారు.

## జాతీయ రహదారిపై రాత్రి వేళల్లో గస్తీ ముమ్మరం...

- రోడ్డు పక్కన వాహనాలు నిలిపితే చలాన్లు...
- బ్లాక్ స్పాట్స్, రోడ్డు గుంతలను వెంటనే పూడ్చాలని హైవే అధికారులకు ఆదేశం...
- సూర్యాపేట డిఎస్పీ ప్రసన్న కుమార్..



సూర్యాపేట టౌన్ జులై 24 (అక్షరం న్యూస్ )

జాతీయ రహదారి ఎన్ హెచ్ 65 పై ప్రమాదాల నివారణకు, రాత్రి వేళల్లో భద్రతను మరింత బలోపేతం చేయడానికి సూర్యాపేట డిఎస్పీ ప్రసన్న కుమార్ శుక్రవారం సూర్యాపేట పట్టణంలో ఎఫ్.సి.ఐ గోదాం జంక్షన్ వద్ద బ్లాక్ స్పాట్ పరిశీలించారు. అనంతరం డిఎస్పీ కార్యాలయం నందు ట్రాఫిక్ ఎస్ఐ యాదవెందర్, నేషనల్ హైవేస్ అథారిటీ అధికారులు, హైవే పెట్రోలింగ్ సిబ్బంది, సూర్యాపేట టౌన్ పోలీసులతో కలిసి ఒక ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, హైవేలపై రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత తీవ్రతరం చేయాలని ఆదేశించారు. వాహనదారులు తమ వాహనాలను రహదారి పక్కన రోడ్డు మార్జిన్లలో నిలపకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు పక్కన అడ్డదిడ్డంగా పార్కింగ్ చేసే వాహనాల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున, అలాంటి వారిపై తక్షణమే చలాన్లు విధించడానికి ఒక ప్రత్యేక వాట్సాప్,కమ్యూనికేషన్ గ్రూప్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డు పక్కన వాహనాలను ఆపకుండా నిరంతరం నిఘా ఉంచాలన్నారు. సమావేశం అనంతరం డిఎస్పీ సూర్యాపేట హైవే పరిధిలోని పలు ప్రమాదకర ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ స్వయంగా పరిశీలించారు. రోడ్డు పక్కన ప్రమాదకరంగా మారిన కొన్ని గుంతలను ఆయన గుర్తించారు. వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని, ఆ గుంతలను ఈరోజు లోపే 24 గంటల్లోగా పూడ్చివేసి, సమస్యను పరిష్కరించాలని జాతీయ రహదారి అధికారులను డిఎస్పీ ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట టౌన్ పోలీస్ సిబ్బంది, హైవే అథారిటీ ప్రతినిధులు మరియు హైవే పెట్రోలింగ్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

## రామగుండం ఏరియా-1లో క్వార్టర్ కౌన్సిలింగ్ నిర్వహణ



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం ఏరియా-1లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల కోసం కేటగిరీ-1 క్వార్టర్ల కౌన్సిలింగ్ శుక్రవారం ఆర్.సి.ఓ.ఏ. క్లబ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్లు రవీందర్ రెడ్డి, తిరుపతి పాల్గొని కౌన్సిలింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించారు.

ఈ కౌన్సిలింగ్‌లో మొత్తం 318 క్వార్టర్లు అందుబాటులో ఉండగా, 97 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. వారిలో 24 మంది తమకు నచ్చిన క్వార్టర్లను ఎంపిక చేసుకొని స్వీకరించారు.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఉద్యోగుల సంక్షేమానికి సంస్థ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, క్వార్టర్ల కేటాయింపు పూర్తిగా నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా చేపట్టినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం నాయకులు, పర్సనల్ విభాగ అధికారులు, సంక్షేమ విభాగం, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మారుతి నగర్లో సర్ కార్యక్రమం లో పాల్గొన్న నడిమింటి శ్రీనివాస్



జడ్చర్ల టౌన్ ప్రతినిధి: జడ్చర్ల 11వ వార్డు మారుతి నగర్ లో బూత్ నెంబర్ 138 లో సర్ కార్యక్రమంలో భాగంగా బిజెపి తరపున కార్యక్రమంలో పాల్గొని ఓటర్లకు అప్లికేషన్ చేసుకునే విధానాన్ని అవగాహన కల్పించిన నాయకులు, ఓటరు జాబితా ప్రక్రియలో భాగంగా లోపాలను సరిచేస్తూ.. కొత్త వాళ్లకు ఓటు హక్కు కల్పించే ప్రయత్నం చేస్తున్నాం, ఇప్పటివరకు 800 అప్లికేషన్స్ పూర్తయినాయి. ఇంకా 300 అప్లికేషన్స్ నమోదు కావాల్సి ఉంది. అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు నడిమింటి శ్రీనివాస్, కాంటెస్టెడ్ కౌన్సిలర్ వాద్యల జ్యోతి, శేఖర్ బెనిగిరెడ్డి, శేఖర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకుడు కృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు జగదీశ్ చారి, బి.ఎల్.ఓ లు లక్ష్మమ్మ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ పురోగతిపై బీఎల్‌వోలతో ఆర్డీవో సమీక్ష సమావేశం



సూర్యాపేట । నేరేడుచర్ల, జూలై 24:అక్షరం న్యూస్

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం హుజూర్‌నగర్ ఆర్డీవో శ్రీనివాస్ బీఎల్‌వోలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, ఇంటింటి సర్వేను పూర్తి చేసి అర్హులైన ప్రతి ఓటరు వివరాలను నమోదు చేయాలని బీఎల్‌వోలకు ఆర్డీవో సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొణతం వెంకట్‌రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు రవితేజ, అనూష, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, తహసీల్దార్ సైదులు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.



## చెక్ డ్యామ్ లో పడి
## 16 సంవత్సరాల యువకుడు మృతి

ఓదెల పెద్దపల్లి జులై 24అక్షరం న్యూస్

పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల రూట్ నారాయణపేట గ్రామానికి చెందిన చేలుక ఆదిత్య 16 తండ్రి పేరు శ్రీనివాస్ శుక్రవారం ఈత కొని వెల్లి చెక్ డ్యామ్ నీటి గుంటలో పడి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై సనత్ కుమార్ రెడ్డి సంఘటన జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు అనంతరం ఎస్సై సనత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రూప్ నారాయణ పేట గ్రామానికి చెందిన సెలుక ఆదిత్య వయసు 16 పో త్కపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు అని శుక్రవారం స్కూలుకి వెళ్లి మధ్యాహ్నం ఇంటికి వచ్చి తన స్నేహితులతో కలిసి షేక్ డ్యాములకు ఈతకు వెళ్లాడని చెక్ డ్యామ్ లో నీటి గుంటలు ఏర్పడక అందులో ప్రమాదవశాస్తు పడి చనిపోయాడని తండ్రి శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సనత్ కుమార్ రెడ్డి తెలిపారు

## కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా మల్లన్న ఆలయానికి ఏసి బహుకరణ



ఓదెల/పెద్దపల్లి జులై 24(అక్షరం న్యూస్ )

మాజీ ఐటీ శాఖ మంత్రి డైనమిక్ యువ నాయకుడు కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలను తాజా మాజీ జెడ్పీటిసి గంట రాములు ఆధ్వర్యంలో మండలంలోని ఓదెల మల్లికార్జున స్వామి ఆలయంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా కేటీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు అర్చనలు చేయించి తీర్థ ప్రసాదములు స్వీకరించి అనంతరం కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా ఓదెల మల్లికార్జున స్వామి ఆలయంలో ఉన్న సీతారామ ఆలయానికి  ఏసి ని  బహుకరించారు అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం తాజా మాజీ జెడ్పీటిసి గంట రాములు యాదవ్ మాట్లాడుతూ కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించడం జరిగిందని వారు అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఉంటూ తెలంగాణ ప్రజలకు మరిన్ని సేవలు అందించేందుకు మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని అన్నారు అదేవిధంగా రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా మళ్ళీ బిఆర్ఎస్ పార్టీ అధికారం చేపడుతుందని అన్నారు అదేవిధంగా రాష్ట్రంలో ఏలినోనా ప్రభావంతో భయంకరమైన కరువు వచ్చే పరిస్థితి ఏర్పడిందని  ఇప్పుడున్న ప్రభుత్వం కాలేశ్వరం నీళ్లు లిఫ్ట్ చేయలేని నిస్సాయస్థితిలో ఉందని రైతులను ఆదుకోవడం ప్రభుత్వం విఫలమైందని అదే కేసీఆర్ ఉంటే ప్రతి చెరువు ప్రతి ప్రాజెక్టు నీటితో కళకళలాడేదని అన్నారు  ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకటరెడ్డి సర్పంచ్లు కనిగిరి సతీష్ గారవేణి విజయ నాగరాజు జీల రాజు మద్దిన వేణి రవి ఉపసర్పంచ్ మహేందర్ మాజీ ఎంపిటిసి అరెల్లి మొండయ్య మాజీ సర్పంచులు ఆళ్ల రాజిరెడ్డి తోపాటు మాజీ ఎంపీటీసీలు ఐ రెడ్డి కిషన్ రెడ్డి రౌతు జలపతి  శ్రీకాంత్ గౌడ్ శనవేన ముండయ్య  శ్రీమంతుల సదానందం సూత్రాల శ్రావణ్ కుమార్  తీర్థాల కుమార్ మాట్ల రాజయ్య  రాజు బోడ కుంటి నరేష్  పోలోజు రమేశ్ తోపాటు వివిధ గ్రామాల పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## కేటీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ.



యాదాద్రి భువనగిరి జిల్లా/ అక్షరం న్యూస్/ యాదగిరిగుట్ట / జూలై 24 / : శుక్రవారం రోజు టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని యాదగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంతోపాటు రైల్వేస్టేషన్ సమీపంలో గల సహృదయ అనాధ ఆశ్రమంలో వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య , పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరిలు మాట్లాడుతూ, కేటీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని యాదగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని వేడుకున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అరె శ్రీధర్, వాసం రమేష్, ముక్కెర్ల సతీష్ యాదవ్, బండ రామస్వామి, కౌన్యాల నరసింహారెడ్డి, కర్ర చంద్రశేఖర్, అంకం నరసింహ, దండమైన వీరేశం, సుధగాని ఉదయ్, నజీర్, యాకూబ్, కర్రే లింగం ఉన్నారు.

# కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా బీఆర్ఎస్ శ్రేణుల్లో సంబరాలు





- కాసాని చంద్రమోహన్--నాగశేష పద్మ, డా. ఉదయ జ్యోతి--డా. ప్రసాద్ ఆధ్వర్యంలో వేడుకలు.
- ముఖ్య అతిథులుగా తాటి వెంకటేశ్వర్లు, రావు జోగేశ్వరరావు హాజరు.
- కాంగ్రెస్ ప్రభుత్వంపై తాటి వెంకటేశ్వర్ల విమర్శలు.. "కష్టం వస్తే తాటి వస్తాడు" వ్యాఖ్యలు చర్చనీయాంశం.

భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / జూలై 24 / అక్షరం న్యూస్ :–బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) 50వ జన్మదిన వేడుకలను అశ్వారావుపేటలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కాసాని చంద్రమోహన్--నాగశేష పద్మ, 14వ వార్డు కౌన్సిలర్ డా. ఉదయ జ్యోతి--డా. ప్రసాద్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 200 మందికి పైగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత పాల్గొని సంబరాలను జరుపుకున్నారు.

### ముఖ్య అతిథుల సమక్షంలో కేక్ కట్

ఈ కార్యక్రమానికి అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర తొలి ట్రైకార్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తాటి వెంకటేశ్వర్లు, రైతుబంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షుడు రావు జోగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కేటీఆర్ చిత్రపటం ముందు కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు.

### మంగళహారతి.. పాటలతో సందడి

కాసాని నాగశేష పద్మ, కౌన్సిలర్ డా. ఉదయ జ్యోతి కేటీఆర్ చిత్రపటానికి మంగళహారతి ఇచ్చి ప్రత్యేకంగా ఆకట్టుకున్నారు. అనంతరం పార్టీ గీతాలు, కేసీఆర్ పాటలతో నాయకులు, కార్యకర్తలు, చిన్నారులు ఉత్సాహంగా నృత్యాలు చేశారు. కేటీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడంతో పాటు బీఆర్ఎస్ జెండాలు, నినాదాలతో కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు. చివరగా ఒకరికొకరు కేక్, మిఠాయిలు తినిపించుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

### కాంగ్రెస్‌పై తాటి విమర్శలు

ఈ సందర్భంగా మాట్లాడిన తాటి వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతు బీమా, కేసీఆర్ కిట్ వంటి సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రజలకు ఎంతో మేలు చేశాయని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల అమలులో విఫలమైందని విమర్శించారు.

### "కష్టం వస్తే తాటి వస్తాడు" వ్యాఖ్యలు

"మనకు ఏ నాయకుడు, ఆ నాయకుడు అంటూ లేరు... మన ఏకైక నాయకులు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు. అశ్వారావుపేట ప్రజలకు కష్టం వస్తే ముందుగా తాటి వస్తాడు" అంటూ తాటి వెంకటేశ్వర్లు చేసిన వ్యాఖ్యలు సభలో హర్షధ్వానాలు రేకెత్తించాయి. ఈ వ్యాఖ్యలు స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం అభివృద్ధి పనులకు వేగం పెంచాలి






- పలు వార్డుల్లో పర్యటించిన మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు.
- స్థానికుల సమస్యలు తెలుసుకుని అధికారులకు ఆదేశాలు.
- నాణ్యతతో సకాలంలో పనులు పూర్తి చేయాలని సూచన.

భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / జూలై 24 / అక్షరం న్యూస్ :–అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రజల సౌకర్యార్థం చేపట్టనున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నాణ్యతతో పూర్తి చేయాలని మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో పర్యటించి స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత మున్సిపల్, ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన జూపల్లి రమేష్ బాబు, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనే మున్సిపాలిటీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

### నాణ్యతతో పనులు పూర్తి చేయాలి


సీసీ రోడ్లు, డ్రైనేజీలు తదితర మౌలిక వసతుల నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి అభివృద్ధి పనిని నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు, మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు మున్సిపాలిటీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దిలీప్ రెడ్డి, మున్సిపల్ ఏఈ ప్రకాష్, కాంట్రాక్టర్ అప్పారావు, పసుపులేటి రామస్వామి, 18వ వార్డు కౌన్సిలర్ తిరుమల శెట్టి వెంకన్న బాబు, 15వ వార్డు ఇంచార్జ్ మోర్ల వెంకన్న, తోకల సురేష్, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా నూతన అంబేద్కర్ సర్కిల్ నిర్మాణ కొలతలు



చొప్పదండి /కరీంనగర్, జులై 24( అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న అంబేద్కర్ సర్కిల్ కొరకు నిర్ణయించిన కొలతలు ప్రమాదకరంగా వున్నాయి. చొప్పదండి పట్టణంలో సెంట్రల్ లైటింగ్, డివైడర్ ల ఏర్పాటులో భాగంగా రోడ్డు విస్తరణలో అంబేద్కర్ విగ్రహం ను పది రోజుల క్రితం తొలగించారు. అయితే తొలగించిన అంబేద్కర్ విగ్రహం స్థానంలో రోడ్డు మధ్యలో సర్కిల్ ఏర్పాటు చేసి సర్కిల్ లో అంబేద్కర్ విగ్రహంను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. శుక్రవారం రోజున ఈయొక్క సర్కిల్ కొరకు గుండ్రంగా గీసిన కొలతలు ప్రమాధాకరంగా వున్నాయి. చొప్పదండి నుంచి కరీంనగర్ వైపు మార్గంలో ఈ సర్కిల్ ప్రదేశం లో కేవలం ఎడమ వైపుకు మాత్రమే మొత్తం సర్కిల్ కొరకు కొలతలు నిర్ణయించి గీతలు గీసినారు. అయితే సర్కిల్ కొరకు ఏర్పాటు చేసిన, గీసిన గీతలు ఆర్టీసీ బస్ స్టేషన్ సమీపంలోని ఈ సర్కిల్ చొప్పదండి నుంచి కరీంనగర్ వైపు మార్గంలో కేవలం ఎడమ వైపు నే సర్కిల్ ఏర్పాటు కొరకు కొలతలు నిర్ణయించి గీయటం వలన ఈ సర్కిల్ రాక ముందు నుంచి కరీంనగర్ వైపు, చొప్పదండి పట్టణం లోని పోలీస్ స్టేషన్, తహసీల్దార్ ఆఫీస్ కి వెళ్లే వారి వాహనంలు ఈ సర్కిల్ కి వచ్చే సరికి ఈ సర్కిల్ లో కొలతలు మొత్తం ఎడమ వైపు కే ఉండటం వలన వాహనం లకి ముఖ్యంగా భారీ వాహనములు నడిపే వారికి పూర్తిగా సందేహంగా ఉండి ప్రమాద కరంగా వుంది. ఇప్పటికయినా ఈ సర్కిల్ కోలతలను కరీంనగర్ వైపుకు రోడ్డులో పూర్తిగా ఎడమ వైపుకు కాకుండా రోడ్డు మధ్యలో అంబేద్కర్ విగ్రహం ను ఏర్పాటు చేసి డివైడర్ కి సమాన స్థానంలో విగ్రహంను ఏర్పాటు చేసి విగ్రహంకు రెండు వైపులా సమాన దూరం సర్కిల్ కు కొలతలు నిర్ణయుంచి అంబేద్కర్ సర్కిల్ ఏర్పాటు చేసేలా చొప్పదండి మున్సిపల్ అధికారులు, రోడ్డు భవనాల శాఖ అధికారులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



# సింగరేణి భవిష్యత్తుకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు






- సింగరేణిని లాభాల బాటలో నడిపించడం అందరి బాధ్యత.
- పోటీ ప్రపంచంలో సింగరేణిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేలా కార్యాచరణ చేపట్టాలి.
- కొత్త బొగ్గు బ్లాకుల అభివృద్ధితో పాటు క్రిటికల్ మినరల్స్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లోకి విస్తరించాలి.
- సమిష్టి కృషితో సింగరేణిని మరింత బలోపేతం చేయాలి.

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూలై 24 / అక్షరం న్యూస్ -: సింగరేణి సంస్థను కాపాడుకోవడం, లాభాల బాటలో నడిపించడం, పోటీ ప్రపంచంలో మరింత బలోపేతం చేయడం, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడం అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, యాజమాన్యం అందరి ఉమ్మడి బాధ్యత అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సింగరేణి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, సంస్థ భవిష్యత్తుకు అవసరమైన ప్రతి నిర్ణయానికి ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్), తెలంగాణ స్టేట్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ (టీఎస్‌జెన్‌కో) ఉన్నతాధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమీక్ష సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పాల్గొన్నారు. సమావేశంలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, జిల్లా కలెక్టర్ అంకిత్, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, ఎస్‌సీసీఎల్ చైర్మన్ ఒ మేనేజింగ్ డైరెక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్, ఐఏఎస్, టీఎస్‌జెన్‌కో చైర్మన్ ఒ మేనేజింగ్ డైరెక్టర్ హరీష్, ఐఏఎస్, ఎస్‌సీసీఎల్ డైరెక్టర్ (పర్సనల్, అడ్మినిస్ట్రేషన్ ఒ వెల్ఫేర్) గౌతమ్ పొట్రూ, జనరల్ మేనేజర్లు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎస్‌సీసీఎల్ చైర్మన్ ఒ మేనేజింగ్ డైరెక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంస్థ ప్రస్తుత ఆర్థిక పరిస్థితి, బొగ్గు ఉత్పత్తి, కొత్త బొగ్గు గనుల అభివృద్ధి, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, ఆధునిక సాంకేతికత వినియోగం, ఉద్యోగుల సంక్షేమ కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణ, సంస్థ దీర్ఘకాలిక అభివృద్ధి లక్ష్యాలను వివరించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ తెలంగాణకు సింగరేణి ఆత్మవంటిదని, 130 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన ఈ సంస్థను కాలానుగుణంగా మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఒకప్పుడు బొగ్గు ఉత్పత్తి రంగంలో సింగరేణిదే ఏకచ్ఛత్రాధిపత్యమని, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల బహిరంగ వేలం విధానాన్ని అమలు చేయడంతో అనేక ప్రైవేట్ సంస్థలు రంగంలోకి వచ్చి పోటీ తీవ్రంగా పెరిగిందన్నారు. ఈ పరిస్థితుల్లో నాణ్యత, ఉత్పాదకత, ఆధునిక సాంకేతికత, వ్యయ నియంత్రణ ద్వారా పోటీతత్వాన్ని పెంచుకుంటేనే సింగరేణి భవిష్యత్తు మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ఒకప్పుడు బీఎస్ఎన్ఎల్ దేశంలో అత్యంత బలమైన ప్రభుత్వ రంగ సంస్థగా ఉన్నప్పటికీ పెరుగుతున్న పోటీని సమర్థంగా ఎదుర్కోలేక వెనుకబడిన విషయాన్ని గుర్తు చేస్తూ, అలాంటి పరిస్థితి సింగరేణికి రాకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. జెన్‌కోతో పాటు ఇతర విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు సరఫరా చేసే బొగ్గు అత్యున్నత నాణ్యతతో ఉండాలని స్పష్టం చేశారు. తవ్వకాల సమయంలో బొగ్గులో మట్టి, రాళ్లు, ఇతర మలినాలు కలవకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట బొగ్గు వాషింగ్ చేపట్టి యాష్ కంటెంట్ తగ్గించాలని సూచించారు. గ్రేడ్-4, గ్రేడ్-5, గ్రేడ్-6 ప్రమాణాల ప్రకారం బొగ్గును శాస్త్రీయంగా బ్లెండింగ్ చేసి సరఫరా చేయడం ద్వారా వినియోగదారుల విశ్వాసం పెరుగుతుందని, మార్కెట్లో సింగరేణి ప్రత్యేకత మరింత పెరుగుతుందని తెలిపారు. సింగరేణి లాభాల్లో ఉంటేనే వేలాది మంది కార్మికులు, వారి కుటుంబాల భవిష్యత్తు భద్రంగా ఉంటుందని పేర్కొంటూ, సంస్థను లాభాల బాటలో నడిపించడం ప్రతి అధికారి, ఉద్యోగి, కార్మికుడి బాధ్యత అని స్పష్టం చేశారు. జనరల్ మేనేజర్లు, డైరెక్టర్లు, అధికారులు, కార్మికులు కలిసి ప్రతి గని స్థాయిలో చర్చలు నిర్వహించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. సొంత కుటుంబం అభివృద్ధికి చూపే నిబద్ధతతోనే సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. గత దశాబ్ద కాలంలో కొత్త బొగ్గు బ్లాకుల అభివృద్ధిలో ఆశించిన పురోగతి సాధించలేకపోయామని పేర్కొన్న ఉప ముఖ్యమంత్రి, యాదాద్రి, భద్రాద్రి తదితర థర్మల్ విద్యుత్ కేంద్రాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొత్త బొగ్గు బ్లాకులను గుర్తించి వేగంగా అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒడిశాలోని నైని బ్లాక్, తాడిచర్ల-2 ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, అటవీ అనుమతుల సమస్యలను వేగంగా పరిష్కరించినట్లు తెలిపారు. రాబోయే 15 నుంచి 20 ఏళ్లలో ఇంధన రంగంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకోనున్న నేపథ్యంలో సింగరేణి కేవలం బొగ్గు ఉత్పత్తికి పరిమితం కాకుండా థర్మల్ పవర్, సోలార్, పంప్డ్ స్టోరేజ్, గ్రీన్ హైడ్రోజన్, బ్యాటరీ స్టోరేజ్, గ్రీన్ ఎనర్జీ వంటి రంగాల్లో కూడా విస్తరణకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. సెమీకండక్టర్లు, ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీలు, చిప్ తయారీకి అత్యంత కీలకమైన లిథియం, కోబాల్ట్, రేర్ ఎర్త్ మినరల్స్ వంటి క్రిటికల్ మినరల్స్ అన్వేషణ, మైనింగ్ రంగంలో సింగరేణి ప్రవేశించాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా ఈ ఖనిజాలకు భారీ డిమాండ్ ఉన్నందున ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా వంటి దేశాల్లో క్రిటికల్ మినరల్స్ బ్లాకుల వేలంలో పాల్గొనే అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. సింగరేణిలో ఉన్న మైనింగ్ నిపుణులు, ఇంజనీర్లు, కార్మికుల అనుభవాన్ని అంతర్జాతీయ స్థాయి ప్రాజెక్టుల్లో వినియోగించి సంస్థకు కొత్త ఆదాయ వనరులు సృష్టించాలని పేర్కొన్నారు. ఇకపై సింగరేణి బోర్డు సమావేశాలు కేవలం పరిపాలనా అంశాలకు పరిమితం కాకుండా సంస్థ విస్తరణ, పెట్టుబడులు, సాంకేతిక ఆధునీకరణ, రాబోయే పదేళ్ల అభివృద్ధి వ్యూహంపై చర్చించే వేదికగా మారాలని సూచించారు. కార్పొరేట్ సంస్థల మాదిరిగా స్పష్టమైన లక్ష్యాలు, కాలపట్టిక రూపొందించి నిర్దిష్ట గడువులో పనులు పూర్తి చేసే విధంగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ఎలాంటి జాప్యానికి తావు లేకుండా పనులను వేగవంతం చేయాలని, వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ అంశాలను ప్రతిరోజూ సమీక్షిస్తూ ప్రత్యేక కార్యాచరణతో పరిష్కరించాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయంతో నిర్ణీత గడువులో లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎల్-నినో ప్రభావం నేపథ్యంలో సింగరేణి సంస్థ తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై కూడా సమావేశంలో సమీక్ష నిర్వహించారు. సంబంధిత శాఖలు సమన్వయంతో ముందస్తు కార్యాచరణ చేపట్టి ఎల్-నినో ప్రభావాన్ని తగ్గించే చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక ఆదాయం ఆర్జించే ప్రభుత్వ రంగ సంస్థగా సింగరేణిని మరింత అభివృద్ధి చేసి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే సంస్థగా తీర్చిదిద్దేందుకు అధికారులు, ఉద్యోగులు, కార్మికులు సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పిలుపునిచ్చారు. ఈ సమీక్ష సమావేశంలో సింగరేణి సంస్థ జనరల్ మేనేజర్లు, డైరెక్టర్లు, జెన్‌కో అధికారులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




### మోటకొండూరులో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు బంధు విజయవంతం



యాదాద్రి భువనగిరి జిల్లా/ అక్షరం న్యూస్/ యాదగిరిగుట్ట / జూలై 24 / : శుక్రవారం రోజు మోటకొండూరు మండల కేంద్రంలో దేశవ్యాప్తంగా నీట్ పేపర్ లీక్ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద లక్షలాది మందితో ధర్నా చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జి చేయడం దుర్మార్గమని మోటకొండూరు మండల కేంద్రంలో విద్యాసంస్థలు ఏఐవైఎఫ్ ఏఐఎస్ఎఫ్ ఎన్ ఎస్ సి ఐ విద్యాసంఘాలు మండలంలోని పాఠశాలను బందు పాటించడం జరిగింది. ఏ.ఐ.ఎస్.ఎఫ్, ఏ.ఐ.వై .ఎఫ్ , ఎన్.ఎస్. యు.ఐ విద్యార్థి సంఘాల నాయకులు ఆలేటి బాలరాజుమాట్లాడుతూ కేంద్రము ప్రభుత్వము నీట్ పేపర్ లీకు కారణం కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేందర్ ప్రధానిరాజీనామా చేయాలని ఢిల్లీలో జంతర్మంతర్ వద్ద లక్షలాది విద్యార్థులు నిరసన కార్యక్రమం చేస్తుండగా కేంద్ర బలగాలతో లాఠీ చార్జీలు చేసి వాసు వాయువు ఉపయోగించి లాఠీలకు ఇసుపసులను కొట్టి విద్యార్థులపై రాక్షస తత్వాన్ని చూపిస్తూ జంతర్ మంతర్ రక్తమడుగులై పారింది రాళ్లతో విసురుతూ విద్యార్థులను చితకబాదిన కేంద్ర ప్రభుత్వం మూర్ఖత్వం అని ఖండిస్తూ నీటి విద్యార్థులకు ధర్నాలో నిర్లక్షతంగా కొట్టి కాళ్లు చేతులు విరిగి హాస్పటల్లో చికిత్స పొందుతున్న విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి. నీటి విద్యార్థులకు న్యాయం చేయాలి కేంద్ర విద్యా శాఖమంత్రి ధర్మేందర్ ప్రధాని రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ మోటకొండూరు మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలో విజయవంతంగా బంధు చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఏ.ఐ.ఎస్.ఎఫ్.ఎస్ విద్యార్థి సంఘం నాయకులు గాదగాని మణికంఠ బీస సాయి , ఎన్.ఎస్ యు.ఐ విద్యార్థి సంఘనాయకులు ఈప్పు మహేష్ , ఏ .ఐ.వై.ఎఫ్ మండల నాయకులు గొట్టిపాముల సునీల్ కుమార్ , బీరకాయల మధు , మారబోయిన భార్గవి , దీక్షిత , గాజరాజు,మీ అశ్విని తదితరులు పాల్గొన్నారు..

### కేటీఆర్ 50వ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు గొడుగులు, నోటు పుస్తకాలు,



### ఎగ్జామ్ ప్యాడ్ లు, స్టేషనరీ పంపిణీ.

రంగారెడ్డి జిల్లా :శంకర్పల్లి :జులై 24: అక్షరం న్యూస్ : బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 50వ జన్మదినం సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చైతన్యపురి డివిజన్ ఫణిగిరి కాలనీలో గల ఆదర్శ అనాధ శరణాలయంలోని 50 మంది విద్యార్థులకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు శివప్రకాష్ గొడుగులు, నోటు పుస్తకాలు, ఎగ్జామ్ ప్యాడ్ లను పంపిణీ చేశారు. అనంతరం శివప్రకాష్ మాట్లాడుతూ కేటీఆర్ మరెన్నో ఇలాంటి పుట్టినరోజులు జరుపుకోవాలని, రానున్న రోజుల్లో ఉన్నతమైన పదవులను అధిరోహించాలని లక్ష్మీ నరసింహ స్వామిని కోరుకున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాశెట్టి అజయ్ కుమార్, యాదగిరి ముదిరాజ్, కడియం మోహన్, రవి యాదవ్, రాకేష్,సాయి యాదవ్, తోట శ్రీనివాస్ యాదవ్, కె.వి స్వామి,పోలీస్ శ్రీను, శ్రావణ్, లక్కీ, సాయి ప్రసాద్, రమేష్, గణేష్, మహేష్, గానీ, ఆసిఫ్, టోనీ, ప్రవీణ్, ఉద్యమకారులు, మహిళా నాయకులు, కాలనీ వాసులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి/ జూలై 24/ అక్షరం న్యూస్: బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన రహదారి వరకు పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు.

ఈ సందర్భంగా మోరంపూడి అప్పారావు మాట్లాడారు. కేటీఆర్ తెలంగాణ శీఘ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే నాయకుడని కొనియాడారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ 3.0 ప్రభుత్వం రాబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, సర్పంచ్‌లు, యువజన విభాగం ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నీట్ లీకేజీకి బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి: ఎస్ ఎఫ్ ఐ

- ములకలపల్లిలో విద్యా సంస్థల బంద్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి/ జూలై 24/ అక్షరం న్యూస్: కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి తక్షణమే రాజీనామా చేయాలని ఎస్ఎఫ్ఐ మండల నాయకుడు ముదిగొండ ప్రశాంత్ డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజీని నిరసిస్తూ శుక్రవారం రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ములకలపల్లి మండలంలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ... బీజేపీ పాలనలో దేశ విద్యా రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని ఆరోపించారు. డాక్టర్లు కావాలనే విద్యార్థుల ఆశలను నీట్ పేపర్ లీకేజీ అసంపూర్తి చేసిందని, ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి రాజీనామా చేయడంతో పాటు ప్రధాని నరేంద్ర మోదీ విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ)ని వెంటనే రద్దు చేయాలని, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసుల అక్రమ దాడులను తక్షణమే నిలిపివేయాలని కోరారు. నీట్ విచారణ పారదర్శకంగా జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నాగచైతన్య, సంజయ్, శేఖర్, గోపిక, ఏఐఎస్ఎఫ్ నాయకులు నిఖిల్ తేజ, శ్రీహర్ష తదితరులు పాల్గొన్నారు.



# గడ్డం లక్ష్మి పార్థివదేహానికి మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ నివాళి





● కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం

●మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్..

హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/జూలై24/అక్షరం న్యూస్:-

బీఆర్ఎస్ పార్టీ హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ వ్యక్తిగత సహాయకుడు (పర్సనల్ పి.ఏ) గడ్డం మోహన్ తల్లి గడ్డం లక్ష్మి మృతిచెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ శుక్రవారం వారి నివాసానికి వెళ్లి గడ్డం లక్ష్మి పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గడ్డం లక్ష్మి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించిన ఆయన ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ధర్మారం గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని గడ్డం లక్ష్మికి ఘన నివాళులర్పించారు. అలాగే కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## బీఆర్ఎస్ కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ మమేకం

● రైతుల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించిన మాజీ ఎమ్మెల్యే



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/జూలై 24/అక్షరం న్యూస్

బీఆర్ఎస్ పార్టీ హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ వ్యక్తిగత సహాయకుడు గడ్డం మోహన్ తల్లి గడ్డం లక్ష్మి మృతిచెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ శుక్రవారం వారి నివాసానికి వెళ్లి పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం తిరుగు ప్రయాణంలో హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉన్న బీఆర్ఎస్ కార్యకర్తలను గమనించిన మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, మాజీ జడ్పీ చైర్మన్ మారపల్లి సుధీర్ కుమార్ తమ వాహనాన్ని ఆపి కార్యకర్తలను ఆప్యాయంగా పలకరించారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని కలిసి టీ తాగుతూ స్థానిక రాజకీయ పరిస్థితులు రైతుల సమస్యలపై చర్చించారు.

ఈ సందర్భంగా వొడితల సతీష్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం వారి సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. రైతులు, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మండల సురేందర్, మాజీ మండల అధ్యక్షుడు మారుపాటి మహేందర్ రెడ్డి, కొప్పూరు సర్పంచ్ గద్ద కుమారస్వామి, ముల్కనూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు శనిగరపు సదానందం, మాడిశెట్టి కుమారస్వామి, మాడుగుల అశోక్, గుడికందుల రాజు, పుల్లస్వామి, పత్తిపాక వేణు, జనగాని సమ్మయ్య, సంగేం రమేష్, మొగిలి, మండల యుగంధర్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపూర్‌లో ఘనంగా కేటీఆర్ జన్మదినవేడుకలు



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )జులై 24:

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని మండలం లో ని ఇబ్రహీంపూర్ గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు గన్నోజు మధు మాట్లాడుతూకేటీఆర్ ప్రజాసేవకుఅంకితభావంతో పనిచేస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు దామెర వెంకన్న. జోగు కుమార్. మాజీ వార్డ్ నెంబర్ కొండ అశోక్. గిరబోయిన సతీష్. గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు పండుగ ప్రేమ్. నూనె మల్లేష్. పండుగ మహేష్. దొరగొల్ల మహేష్ దోరగొల్ల రాజు. గీరబోయిన ప్రశాంత్. పండుగ శేఖర్ .ఉప్పరి కుమార్. సుద్దాల నాగరాజు. జేరిపోతుల సృజన్.గ్యార స్వామి. నవీన్. కొండ ఉదయ్. గంగరబోయిన సురేష్. దొరగొల్ల శ్రీను. ఎండి రబ్బాని. పండుగ రామ్. ఎండి బాబర్. శివార్ల కార్తీక్. గ్రామ పార్టీ నాయకులు పార్టీ శ్రేణులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా సీతారామ ప్రాజెక్టు నీళ్లు

● సిరిపురం మేజర్ నుండి తల్లాడ చెరువులకు విడుదల చేయాలి ..

● డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ని కోరిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాపా అప్పయ్య

ఖమ్మం జిల్లా/తల్లాడ టౌన్ జూలై 24 (అక్షరం న్యూస్)

భద్రాద్రి కొత్తగూడెం లో సింగరేణి గెస్ట్ హౌస్ నందు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ని తల్లాడ సీనియర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాపా అప్పయ్య



మర్యాదపూర్వకంగా కలుసుకొని రైతుల సంక్షేమమే లక్ష్యంగా వినతి గా రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా సీతారామ ప్రాజెక్టు నీళ్లు సిరిపురం మేజర్ నుండి తల్లాడ చెరువులకు విడుదల చేయాలని మల్లు భట్టి విక్రమార్క ని కోరారు. ఈ నీరు తల్లాడ చెరువులకు చేరితే భూగర్భ జలాలు పెరగడంతో పాటు రైతులకు సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. వరి,ఇతర పంటల సాగు సాఫీగా కొనసాగి రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అందువలన తల్లాడ మండల రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా సీతారామ ప్రాజెక్టు నీటిని తక్షణమే సిరిపురం మేజర్ నుంచి తల్లాడ చెరువులకు విడుదల చేయాలని గౌరవనీయులు మల్లు భట్టి విక్రమార్క ని కాపా అప్పయ్య కోరారు. ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ , కాపా రామారావు , షేక్ జమాల్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా త్రాగునీటి అవసరాలకు





●గోదావరి జలాలు.

●రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

●ఏన్కూరు కెనాల్ వద్ద నీటి ప్రవాహాన్ని

●పరిశీలించిన డిప్యూటీ సీఎం

ఖమ్మం జిల్లా/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 24( అక్షరం న్యూస్)

రాష్ట్రంలో నెలకొన్న 'ఎల్ నినో' తీవ్ర వాతావరణ పరిస్థితుల వల్ల ఖమ్మం జిల్లా ప్రజలు తాగునీటి ఎద్దడి ఎదుర్కొకుండా ప్రజా ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టిందని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. భద్రాచలం వద్ద సీతారామ ప్రాజెక్టు నుంచి గోదావరి జలాలను తాగునీటి అవసరాల కోసం ఖమ్మం జిల్లాకు అందిస్తోందని ఆయన అన్నారు. రెండు రోజులుగా నీటిని తరలిస్తున్న గోదావరి జలాలను డిప్యూటీ సీఎం భట్టి శుక్రవారం సాయంత్రం ఏన్కూర్ నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువ రెడ్డిగూడెం వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. ఎల్ నినో ప్రభావం ఎంత ఉన్నప్పటికీ, జిల్లాలో ఏ ఒక్క గ్రామంలోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు ఉపముఖ్యమంత్రి దిశా నిర్దేశం దిశానిర్దేశం చేశారు. ఏన్కూర్ రెగ్యులేటర్ వద్ద నాగార్జునసాగర్ (బీరా) కాలువలోకి సీతారామ ఎత్తిపోతల పథకం నీటి పంపిణీ ప్రక్రియ వేగవంతంగా సాగుతోంది. సీతారామ ప్రాజెక్టు నుంచి సుమారు 1,500 క్యూసెక్కుల గోదావరి నీటిని ఏన్కూర్ రెగ్యులేటర్ వద్దకు తీసుకువచ్చి, అక్కడి నుంచి ఎన్ఎస్పీ కాలువ ద్వారా పలు చెరువులకు, ప్రాజెక్టులకు నీటిని తరలింపు జరుగుతోంది. ఏన్కూర్ రెగ్యులేటర్ నుంచి ఎన్ఎస్పీ కాలువ ద్వారా దిగువ వైపునకు 1,000 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది. ఈ నీరు సుమారు 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న లంకా సాగర్ ప్రాజెక్టు వరకు వెళుతుంది. రెగ్యులేటర్ నుంచి ఎన్ఎస్పీ కాలువ ద్వారా పైభాగంలో ఉన్న ప్రాంతాలకు 500 క్యూసెక్కుల నీటిని మళ్లిస్తున్నారు. ఇందులో 250 క్యూసెక్కుల నీటిని వైరా రిజర్వాయర్‌కు మళ్లించడం జరుగుతోంది. మిగిలిన 250 క్యూసెక్కుల నీటిని పరిధిలోని చెరువులకు విడుదల చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, రాష్ట్ర హస్త కళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, సుడా చైర్మన్ పువ్వాల్ల దుర్గాప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ఎస్‌యూఐ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్

●కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మంద్ర ప్రధాన రాజీనామా చేయాలి.

● మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడలు జక్కుల అనిల్..

హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/జూలై 24/అక్షరం న్యూస్:-

నీట్ పేపర్ లీక్ ఘటనతో పాటు ఢిల్లీలో నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై జరిగిన లాఠీచార్జిని ఖండిస్తూ రాష్ట్ర ఎన్ఎస్‌యూఐ పిలుపు మేరకు భీమదేవరపల్లి మండలంలో శుక్రవారం విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. ఎన్ఎస్‌యూఐ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండలంలోని పాఠశాలలు కళాశాలలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ విద్యా వ్యవస్థపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని విమర్శించారు. నీట్ పేపర్ లీక్ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహించి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం చేపడుతున్న ఆందోళనలకు మద్దతుగా తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు నిరసనలు విరమించబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జక్కుల అనిల్ యాదవ్, ఎన్ఎస్‌యూఐ నాయకుడు ఆదరి మహేందర్ యాదవ్, యువజన కాంగ్రెస్ నాయకులు చిట్కూరి అనిల్, గుడిగందుల రాజు, ఆదరి రాజేందర్ యాదవ్, గిరబోయిన అఖిల్ యాదవ్, చిట్కూరి నితిన్, తాళ్ల అరవింద్ గౌడ్, మర్రి దేవరాజు, వేణు, నిఖిల్, తాళ్లపల్లి ప్రవీణ్, చిట్టంపల్లి స్వామి, కూకట్ల కౌశిక్ యాదవ్ తదితరులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## నూతన ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన సత్తుపల్లి నియోజకవర్గం

●బి ఎల్ ఎ ఇన్చార్జి రాయల రాము



ఖమ్మం జిల్లా/తల్లాడ టౌన్ జులై 24 (అక్షరం న్యూస్)

తల్లాడ పట్టణానికి చెందిన మైసరావు - కృష్ణవేణి దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమం శుక్రవారం తల్లాడ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సత్తుపల్లి నియోజకవర్గ బి ఎల్ ఏ ఇంచార్జ్ రాయల రాము పాల్గొన్నారు. కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాయల రాము మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇండ్లను జిల్లా మంత్రుల సహకారంతో. సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు తల్లాడ పట్టణానికి వచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. ●ఈ కార్యక్రమంలో పాస్టర్లు ఎం ం జ్యోతి , కన్నబాబు,నాయకులు దగ్గుల శ్రీనివాస్ రెడ్డి,అయినాల నరసింహారావు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# గడ్డం లక్ష్మి పార్థివదేహానికి మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ నివాళి





- కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం
- మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్..

హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/జూలై24/అక్షరం న్యూస్:-

బీఆర్ఎస్ పార్టీ హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ వ్యక్తిగత సహాయకుడు (పర్సనల్ పి.ఏ) గడ్డం మోహన్ తల్లి గడ్డం లక్ష్మి మృతిచెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ శుక్రవారం వారి నివాసానికి వెళ్లి గడ్డం లక్ష్మి పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గడ్డం లక్ష్మి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించిన ఆయన ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ధర్మారం గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని గడ్డం లక్ష్మికి ఘన నివాళులర్పించారు. అలాగే కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్





- బ్లాక్‌స్పాట్లలో భద్రతా పనులు త్వరితగతిన పూర్తి చేయాలి..
- ప్రమాదాల కారణాలపై సమగ్ర అధ్యయనం చేసి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి..
- ప్రతి నెల మూడవ శుక్రవారం సమీక్ష..
- ఖమ్మం కార్పొరేషన్, కల్లూరు, మధిర, సత్తుపల్లి, ఏదులాపురం, వైరా పట్టణాల్లో వీధి వ్యాపారాలకు రెడ్‌జోన్ ప్రాంతాలు గుర్తించాలి..
- మున్సిపల్ ప్రాంతాల్లో శాస్త్రీయ పార్కింగ్ విధానం అమలు చేయాలి..
- రోడ్డు భద్రతా చర్యలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం జిల్లా/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 24( అక్షరం న్యూస్)

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని, రోడ్డు భద్రతా విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పోలీస్, జాతీయ రహదారులు, రోడ్లు భవనాలు, మున్సిపల్, తదితర శాఖల అధికారులతో రోడ్డు భద్రతా చర్యలపై సమీక్షించారు. సమావేశం ప్రారంభంలో గత సమావేశంలో ఇచ్చిన ఆదేశాల అమలు నివేదిక (ూాష్ఱశీఅ ఖుచవఅ =వజూశీతీ)ను కలెక్టర్ సమీక్షించారు. లిజిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి జిల్లాలో గుర్తించిన బ్లాక్‌స్పాట్లలో చేపట్టిన అన్ని రోడ్డు భద్రత పనులను అత్యంత త్వరగా పూర్తి చేయాలని, జాతీయ రహదారులపై చేపట్టాల్సిన పనులను సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని పూర్తి చేయాలని, రోడ్డు భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. జాతీయ రహదారుల వార్షిక నిర్వహణ పనులు నాణ్యతతో చేపట్టాలని సూచించారు. పోలీస్ శాఖ సమర్పించిన గణాంకాలను కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో బ్లాక్ స్పాట్లను గుర్తించి సరిదిద్దే చర్యలు చేపట్టినప్పటికీ, ఇప్పటికీ దాదాపు ప్రతి రోజూ ఒకరు ప్రాణాలు కోల్పోతుండటం ఆందోళన కలిగించే అంశమన్నారు. ప్రాణాంతక ప్రమాదాలకు గల కారణాలను శాస్త్రీయంగా విశ్లేషించి సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి వాటి నివారణకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి, అత్యవసర చర్యలు అవసరమైన చోట్ల యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని సూచించారు. ప్రతి నెల మూడవ శుక్రవారం రోడ్డు భద్రత సమీక్ష సమావేశం నిర్వహిస్తామని, పోలీస్, జాతీయ రహదారుల శాఖ, ఆర్ అండ్ బి అధికారులు సంయుక్తంగా రోడ్లను పరిశీలించి, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, ప్రతిపాదనలు, ప్రణాళికలతో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. వేగ నియంత్రణ కోసం ప్రతిచోటా స్పీడ్ బ్రేకర్లకే పరిమితం కాకుండా, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో జిగ్‌జాగ్ ట్రాఫిక్ మూవ్‌మెంట్ వంటి ప్రత్యామ్నాయ ఇంజినీరింగ్ చర్యలను అమలు చేసే అవకాశాలను పరిశీలించాలని, క్షేత్ర స్థాయిలో పరిశీలించి ప్రాధాన్యతా పనులపై నివేదిక ఇవ్వాలని సూచించారు. జాతీయ రహదారుల వెంట హోటళ్లు, ధాబాల వద్ద ట్రక్కులు రోడ్లపైనే పార్కింగ్ చేయడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నా యని పేర్కొంటూ, అలాంటి ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారులపై పార్కింగ్ జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్రాఫిక్ నిబంధనలను పదేపదే ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే వారి డ్రైవింగ్ లైసెన్సులను రద్దు చేయాలని సూచించారు. చట్టాన్ని ఉల్లంఘించే వారికి గట్టి సందేశం వెళ్లేలా వ్యవహరించాలని తెలిపారు. బెల్ట్ షాపులు, బార్ల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను ఆదేశించారు. జాతీయ రహదారులపై గుర్తించిన అక్రమ ఆక్రమణలను వెంటనే తొలగించాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న యాక్సెస్ రోడ్లను తొలగించాలని, అనుమతులు లేని హోటళ్లు, ధాబాల వద్ద ఏర్పాటు చేసిన అక్రమ ప్రవేశ మార్గాలను కూడా తొలగించాలని ఆదేశించారు. ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో విస్తృతంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.

రోడ్లపై ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించే స్టాళ్లను సున్నితంగా తొలగించాలని, వీధివ్యాపారుల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకుంటూనే ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగించే ప్రాంతాల్లో వ్యాపారాలను నియంత్రించాలని సూచించారు. ప్రధాన కూడళ్లు, రెడ్‌జోన్ ప్రాంతాల్లో మాత్రం వీధి వ్యాపారాలను అనుమతించరాదని, అవసరమైతే ప్రత్యామ్నాయ స్థలాలను గుర్తించాలని తెలిపారు. ఖమ్మం, కల్లూరు, మధిర, సత్తుపల్లి, ఏదులాపురం, వైరా పట్టణాల్లో వీధి వ్యాపారాలకు రెడ్‌జోన్ ప్రాంతాలను స్పష్టంగా గుర్తించాలని, ఆ ప్రాంతాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ వీధి వ్యాపారాలను అనుమతించరాదన్నారు. వచ్చే సమీక్ష సమావేశం నాటికి అన్ని పట్టణ ప్రాంతాల్లో నో-వెండింగ్/రెడ్‌జోన్ ప్రాంతాలను గుర్తించి నివేదిక సమర్పించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ ప్రాంతాల్లో పార్కింగ్‌ను పూర్తిగా ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం ఎక్కడపడితే అక్కడ వాహనాలు పార్కింగ్ చేయడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొంటూ, బెంగళూరులో అమలవుతున్న శాస్త్రీయ పార్కింగ్ విధానాన్ని ఆదర్శంగా తీసుకొని జిల్లాలో కూడా అమలు చేయాలని సూచించారు. వచ్చే మూడు నుంచి ఆరు నెలల్లో దశలవారీగా స్పష్టమైన మార్పు కనిపించేలా కార్యాచరణ చేపట్టాలని తెలిపారు. ఈ చర్యలు నిషేధం కోసం కాదని, క్రమబద్ధీకరణ కోసమేనని స్పష్టం చేశారు. ప్రైవేట్ ఆసుపత్రులు, పెద్ద షాపింగ్ సముదాయాల వద్ద కూడా పార్కింగ్‌ను సక్రమంగా నియంత్రించాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు దేశవ్యాప్తంగా అమల్లో ఉన్న రూ.1.50 లక్షల వరకు క్యాష్‌లెస్ అత్యవసర వైద్య చికిత్స సదుపాయంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రమాదం జరిగిన తొలి గంటను 'గోల్డెన్ అవర్ గా పరిగణిస్తారని, ఆ సమయంలో బాధితులకు వెంటనే చికిత్స అందితే ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డీఆర్ఓ సి.హెచ్. రామ్మూర్తి, నేషనల్ హైవే ప్రాజెక్ట్ డైరెక్టర్ దివ్య, డీఎంహెచ్‌వో డాక్టర్ రామారావు, ఐఆర్ఏడి డి.ఆర్.ఎం.ఎస్ హరి బాబు, పోలీస్, రోడ్లు భవనాల శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ ఆందోళనలు, పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్

భీమదేవరపల్లి/జూలై 24/అక్షరం న్యూస్:-



ప్రజా సమస్యల పరిష్కారం కంటే రాజకీయ లబ్ధినే లక్ష్యంగా పెట్టుకుని కాంగ్రెస్ పార్టీ ఆందోళనలు చేపడుతోందని బీజేపీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ విమర్శించారు. భీమదేవరపల్లిలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ పార్లమెంట్‌లో ప్రజా సమస్యలను ప్రస్తావించాల్సిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సభలో తన బాధ్యతను విస్మరించి. బయట నిరసన కార్యక్రమాలు నిర్వహించడం విరుద్ధ ధోరణికి నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనలు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైనవేనని ఆయన ఆరోపించారు. పరీక్షల ప్రక్రియ ముగిసి నెలలు గడిచిన తర్వాత అదే అంశాన్ని మళ్లీ తెరపైకి తీసుకురావడం వెనుక కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని రాజకీయంగా ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశమే కనిపిస్తోందని ఆరోపించారు. ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి ఉంటే పార్లమెంట్ వేదికగా ప్రభుత్వాన్ని నిలదీయాలని బయట ఆందోళనలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం సమంజసం కాదన్నారు. తెలంగాణ ఉద్యమంపై కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం ఆశ్చర్యకరమని ఉద్యమ చరిత్ర ప్రజలకు ఇంకా గుర్తుందని పేర్కొన్నారు. దేశాన్ని ఎన్నో దశాబ్దాలు పాలించిన కాంగ్రెస్ హయాంలో అవినీతి కుంభకోణాలు చోటుచేసుకున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఇప్పుడు అసత్య ప్రచారాలతో ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తోందని అన్నారు. అభివృద్ధి పారదర్శక పాలన ప్రజా సంక్షేమమే బీజేపీ ప్రభుత్వ లక్ష్యాలని పేర్కొంటూ వాస్తవాలను ప్రజలు గుర్తించి తగిన సమయంలో సరైన తీర్పు ఇస్తారని పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ అన్నారు.

## మండలంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

- నీట్ పేపర్ లీకేజ్ కి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి.
- పార్లమెంట్ ముట్టడిని అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధం.
- విద్యార్థుల లాఠీచార్జి పై సమగ్ర విచారణ జరిపించాలి.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/జూలూరుపాడు/జులై24/అక్షరం న్యూస్ : వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జాతీయ కమిటీ పిలుపులో భాగంగా జూలూరుపాడు మండలంలో విద్యాసంస్థల బందు విజయవంతం. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఎ ఐ ఎస్ ఎఫ్ - ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోతు వంశీ, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు పృద్వి మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజ్ కి కారకులైన వారిపై అదేవిధంగా లీకేజ్ గా నైతిక బాధిత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర రాజీనామా చేయాలని ఢిల్లీ కేంద్రంగా విద్యార్థులు జంతర్ మంతర్లో ధర్నా చేస్తుంటే విద్యార్థులపై పోలీసులు లాఠీ చార్జ్ చేయడం అత్యంత దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2014 కంటే తర్వాత 89 పేపర్లు లీకేజ్ ఈ కేంద్ర ప్రభుత్వం ఏం చర్యలు తీసుకోవేదని వ్యక్తం చేశారు. పరీక్షలు నిర్వహించే ఎన్ టి ఏ ఏజెన్సీని ప్రవేట్ వ్యక్తులకు అప్పజెప్పి ఈ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని, ఎన్ టి ఏ ఏజెన్సీ నీ తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజ్ కావడం వల్ల 22 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్న వారి కుటుంబ సభ్యులకు ఒక ప్రభుత్వ ఉద్యోగము మరియు 50 లక్షల ఎక్స్గ్రేషియా కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. నీట్ లీకేజ్ పేపర్ కి లీకేజ్ కి కారణమై 22.50 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం వి బి ఎస్ బిల్లుతో నూతన విద్యా విధానాన్ని 2025 బిల్లును ప్రవేశ పెట్టడానికి ప్రయత్నిస్తుందని ఆరోపించారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం వి బి ఎస్ ఎ బిల్లుకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని కేంద్ర ప్రభుత్వం హెచ్చరించారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు ఎదులాపురం గోపాలరావు సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎ ఐ వై ఎఫ్ మండల కార్యదర్శి పసుపులేటి పవన్, జిల్లా సమితి సభ్యులు అనిల్ కుమార్, ఏఐఎస్ఎఫ్ నాయకులు అఖిల్ దినేష్ చరణ్ కుమార్ ఎస్ఎఫ్ఐ నాయకులు తరుణ్ రామ్ చరణ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణను కలిసిన టీపీసీసీ వైస్ చైర్మన్ నారపోగు వెంకటేశ్వర్లు



ఖమ్మం జిల్లా/ తల్లాడ టౌన్ జూలై 24 (అక్షరం న్యూస్)

కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ని టీపీసీసీ ఎస్సీ విభాగం రాష్ట్ర వైస్ చైర్మన్ నారపోగు వెంకటేశ్వర్లు కలిశారు. శుక్రవారం ఖమ్మంలోని డీసీసీ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఎస్సీ విభాగం రాష్ట్ర వైస్ చైర్మన్ గా నియామకం అయిన సందర్భంగా వెంకటేశ్వర్లును ఆయన ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. డిసిసి అధ్యక్షులకు వెంకటేశ్వర్లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాపా అప్పయ్య, వైరా మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కాపా సుధాకర్ ఉన్నారు.

## నరేందర్ రెడ్డి విజయం నేటి యువతకు స్ఫూర్తిదాయకం

**తుంబూరు దయాకర్ రెడ్డి**





ఖమ్మం జిల్లా/స్టాఫ్ రిపోర్టర్ జూలై 24 (అక్షరం న్యూస్)

ఖమ్మం :రాకెట్ శాస్త్రవేత్త మోర్తాల నరేందర్ రెడ్డి సాధించిన విజయం నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి కొనియాడారు. 'స్కైరూట్ ఏరోస్పేస్' ప్రయోగించిన 'విక్రమ్-1' రాకెట్ విజయంలో కీలక పాత్ర పోషించిన ఖమ్మం జిల్లా వాసి నరేందర్ రెడ్డిని శుక్రవారం మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో దయాకర్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాన్య కుటుంబం నుంచి వచ్చి అంతరిక్ష పరిశోధనా రంగంలో జిల్లా ఖ్యాతిని పెంచడం అభినందనీయమన్నారు. నరేందర్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## డిజిటల్ బ్యాంకింగ్ సేవలపై ఎస్‌బీఐ అవగాహన శిబిరం

- కస్టమర్లకు సులభ, సురక్షిత బ్యాంకింగ్ సేవలే లక్ష్యం..
- శాఖ మేనేజర్ గాజుల దిలీప్



ఖమ్మం జిల్లా/ వైరా టౌన్ జూలై 24 (అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవారం ఎస్‌బీఐ శాఖలో ఇటీవల నూతన శాఖ

మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన గాజుల దిలీప్ ఆధ్వర్యంలో డిజిటల్ బ్యాంకింగ్, సైబర్ భద్రతపై అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గాజుల దిలీప్ మాట్లాడుతూ, స్థానిక శాఖను సేవల పరంగా మరింత అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. కస్టమర్లకు వేగవంతమైన, సులభమైన, సురక్షితమైన బ్యాంకింగ్ సేవలు అందించేందుకు స్టేట్ బ్యాంక్ వాట్సాప్ బ్యాంకింగ్, యోనో (లైట్) యాప్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని సూచించారు. అలాగే, సైబర్ నేరాల నుంచి అప్రమత్తంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మోసాలకు గురికాకుండా పాటించాల్సిన సూచనలను వివరించారు. భవిష్యత్తులో డిజిటల్ బ్యాంకింగ్ సేవల వినియోగం మరింత పెరుగుతుందని, ప్రతి ఖాతాదారుడు డిజిటల్ సేవలను అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా, కేవలం రూ. 3,000 ప్రీమియంతో ప్రమాద బీమా పాలసీ తీసుకుంటే రూ. 60 లక్షల వరకు బీమా రక్షణ పొందే అవకాశాలపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శాఖ సిబ్బంది, ఫీల్డ్ ఆఫీసర్ బాలకృష్ణ, భరత్, రమేష్, వెంకట్, స్నేహతో పాటు పలువురు ఖాతాదారులు పాల్గొన్నారు.

# దేశ సంపదను అంబానీ ఆదానిలకు దోచి పెడుతున్న ప్రధాని నరేంద్ర మోదీ





**-- ఎర్రకోటపై ఎర్ర జెండా ఎగురవేద్దాం .... పార్టీని కాపాడుకుందాం**

**యువతతో చెలగాటమాడుతున్న కేంద్ర ప్రభుత్వం**

**-సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )జూలై



24:సీపీఐ ఎల్లవేళల ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటాలు చేస్తుంద ని..సమస్త కష్టజీవులకు అండ.. సీపీఐ జెండా.. అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. జనగామ జిల్లా రఘునాథపల్లి మండల కేంద్రంలో రెండు రోజుల పాటు జరిగే సీపీఐ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతుల కార్యక్రమానికి శుక్రవారం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంతకు ముందు సీపీఐ జెండాను ఆవిష్కరించే కార్యక్రమంలో ఆయన పాల్గొనడంతో పాటు వివిధ గ్రామాల నుండి సీపీఐలో చేరిన వారికి పార్టీ జెండాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. నీట్ పేపర్ లీకేజీ వల్ల దేశంలోని యువత బంగారు భవిష్యత్తు నాశనమైందని, విద్యార్థుల జీవితాలతో బీజేపీ ప్రభుత్వం చెలగాటమాడుతుందని, ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు విచక్షణ రహితంగా లాఠీ చార్జ్ చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. 12 ఏళ్ల బీజేపీ పాలనలో విసిగి పోయిన నిరుద్యోగ యువత, అసహనానికి గురైన విద్యార్థుల నుంచి పుట్టుకొచ్చిందే జనతా కాక్రోచ్ పార్టీ అని, సోషల్ మీడియాలో కాక్రోజ్ పార్టీకి 2.4 కోట్ల ఫాలోవర్స్ ఉంటే, బీజేపీకి 1.2 కోట్ల ఫాలోవర్స్ మాత్రమే ఉన్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జంతర్ మంతర్ వద్ద అమరణ నిరహార దీక్ష చేస్తున్న సోనామచుంగ్ డిమాండ్లను పట్టించుకోకుండా పోలీసులు బలవంతంగా ఆస్పత్రికి తరలించడం వెనుక ప్రధాని నరేంద్ర మోదీ అంతర్యంప్రజలు అర్థం



చేసుకోవాలన్నారు. నీట్ పేపర్ లీకేజీకి కారణమైన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో నిరుద్యోగులకు రెండు కోట్ల ఉద్యోగాలు కల్పించడంతో పాటు ప్రతి కుటుంబానికి రూ. 15 లక్షలు బ్యాంకులో డిపాజిట్ చేస్తామన్న బీజేపీ హామీలు నీటి మూటలు గానే మిగిలి పోయాయని,

సీపీఐ పేదలు, కూలీలు, కార్మికులకు అనుకూలంగా ఉండే పార్టీ అని అన్నారు. బీజేపీ ఓట్ల చోరీతో పాటు పేపర్ లీకేజీలు, రామాలయంలో చోరీలకు పాల్పడుతుందని, బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఒక దొంగల ముఠా అని, ఈ ముఠాకు నరేంద్ర మోదీ, అవి సీతా షా ముఠా నాయకులని ఎద్దేవ చేశారు. బీజేపీ పాలనలో రైతులు, కార్మికులు, పేద, మధ్య తరగతి ప్రజలు, నిరుద్యోగులు మహిళలు ఎవరు సంతృప్తిగా లేరని, కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొస్తూ, మోదీ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడ తూ కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్నారని ప్రధానిపై ధ్వజమెత్తారు. నరేంద్ర మోదీ, అమిత్ షా జై శ్రీరాం అంటూ మతం పేరుతో ప్రజల్ని రెచ్చగొడుతూ ఓట్లు దండుకోవడానికి ప్రజల్ని మోసం చేస్తున్నారని ఆరోపించారు దేశ సంపదను ప్రధాని నరేంద్ర మోదీ అంబానీ అదానీలక దోచి పెడుతున్నాడని. అయోధ్య రామాలయంకు సంబంధించిన రూ. 200 కోట్ల మాయం వెనుక అసలు దోషులెవరో ప్రజల ముందుంచి ప్రధాని మోదీ తన నిజాయితీని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. అధికారం కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు ఒకరినొకరు బూతులు తిట్టుకుంటూ మాట్లాడటం ట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు. సాగు నీటి సమస్యపై ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రత్యేక క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేసి దేవాదుల రిజర్వాయర్ల ద్వారా సాగు నీటిని అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇట్టబోయిన ఉమా మహేష్, జిల్లా కార్యదర్శి సిహెచ్. రాజారెడ్డి, ఆది సాయన్న, కావటి యాదగిరి,

# విదేశాల్లోని భారతీయుల రక్షణకు

- కేంద్రం ఎలాంటి చర్యలు చేపడుతోంది
- గత కొన్నేళ్లుగా విదేశాల్లో భారతీయులపై దాడులు, నిర్బంధాలు పెరిగాయా..?
- లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి
- లిఖితపూర్వక సమాధానం ఇచ్చిన కేంద్రమంత్రి



ఖమ్మం జిల్లా/స్టాఫ్ రిపోర్టర్ జూలై 24( అక్షరం న్యూస్)

న్యూ ఢిల్లీ: ?విదేశాల్లో సంక్షోభాలు, యుద్ధ వాతావరణం నెలకొన్నప్పుడు భారతీయ పౌరులను సురక్షితంగా రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్‌సభలో శుక్రవారం అడిగిన ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం ఈ మేరకు సమాధానం ఇచ్చింది. విదేశాల్లో భారతీయ పౌరులు, విద్యార్థులు, కార్మికులపై దాడులు, వేధింపులు, అక్రమ నిర్బంధం ఘటనలు గత మూడేళ్లలో పెరిగాయా? దేశాల వారీగా అటువంటి ఘటనల వివరాలు ఏమిటి? రాయబార కార్యాలయాలు అందించిన సహాయం ఎంత? సంఘర్షణ ప్రాంతాల నుంచి భారతీయులను సకాలంలో తరలించేందుకు తీసుకున్న దౌత్యపరమైన, అత్యవసర చర్యలు ఏమిటి? అనే ప్రశ్నలకు కేంద్రం సభలో వివరాలు వెల్లడించింది. కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

### భారత రాయబార కార్యాలయాల ద్వారా సత్వర చర్యలు..

?విదేశాల్లో భారతీయ పౌరులు, విద్యార్థులు లేదా కార్మికులపై దాడులు, వేధింపులు, అక్రమ నిర్బంధం వంటి ఘటనలు ఎదురైనప్పుడు ఆయా దేశాల భారతీయ రాయబార కార్యాలయాలు వెంటనే స్పందిస్తున్నాయని కేంద్రం తెలిపింది. సంబంధిత దేశాల అధికారులతో మాట్లాడి బాధితులకు తగిన సహాయం అందించడంతో పాటు, దర్యాప్తు వేగవంతం చేసి దోషులకు చట్టపరమైన శిక్షపడేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొంది. ఈ సమస్యలను దౌత్యపరమైన చర్చలు మరియు అధికారిక వేదికల ద్వారా ఆయా దేశాల ప్రభుత్వాల దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకెళ్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.

### విదేశాల్లో అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు..

తక్షణమే స్పందించేందుకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 'ర్యాపిడ్ రెస్పాన్స్ సెల్' పనిచేస్తోందని, ఇది అన్ని రక్షణ విభాగాలు, సేవలు మరియు మంత్రిత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటుందని తెలిపింది. డిజిటల్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ సొల్యూషన్ ను కూడా సిద్ధం చేసినట్లు వెల్లడించింది.

### గత రెండేళ్లలో చేపట్టిన ఆపరేషన్ల వివరాలు.

2024 లో హైటిలో 'ఆపరేషన్ ఇంద్రవతి' ద్వారా 17 మందిని, కువైట్‌లో ప్రత్యేక విమానం ద్వారా 45 మంది మృతదేహాలను తరలించారు. అలాగే 2024-25 లో సిరియా నుండి 86 మందిని, 2022-25 మధ్య కాలంలో ఇరాక్ నుండి 135 మందిని రక్షించారు. 2025లో ఇరాన్‌లో 3,597 మందిని, అలాగే ఇజ్రాయెల్‌లో 818 మందిని సురక్షితంగా రప్పించారు. 2025లో శ్రీలంకలో చేపట్టిన హెచ్ఏడీఆర్ 'ఆపరేషన్ సాగర్ బంధు' ద్వారా ప్రత్యేక ×ూఖీ విమానాలు మరియు వాణిజ్య విమానాల ద్వారా మొత్తం 2,500 మంది భారతీయులు క్షేమంగా చేరుకున్నారు. 2025-26లో మయన్మార్-థాయ్‌లాండ్ సరిహద్దు ప్రాంతాల్లోని సైబర్ నేర కేంద్రాల నుంచి 1,741 మంది భారతీయ పౌరులను రప్పించారు. తాజా పరిణామాల నేపథ్యంలో 2026లో పశ్చిమాసియా సంక్షోభం సమయంలో ఇరాన్ నుండి ఆర్మేనియా మీదుగా సరిహద్దు దాటి వచ్చి అందుబాటులో 2,557 మంది భారతీయులు స్వదేశానికి చేరుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం ఆయా వివరాలను సభ ముందుంచింది.

తెలంగాణలో 17 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పూర్తి..

దేశవ్యాప్తంగా, రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల అభివృద్ధిపై లోక్‌సభలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అడిగిన మరో ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం వివరాలు అందజేసింది. తెలంగాణలో ఇప్పటివరకు మొత్తం 40 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఆమోదం పొందగా, వాటిలో 17 యూనిట్లు పూర్తై విజయవంతంగా కార్యకలాపాలు సాగిస్తున్నట్లు కేంద్రం తెలిపింది. రాష్ట్రంలో ఈ ప్రాజెక్టుల నిమిత్తం రూ. 7,623 లక్షలు మంజూరు కాగా, రూ. 6,053 లక్షలు వినియోగించబడ్డాయి. అలాగే వివిధ కేంద్ర పథకాల కింద మరో 13 యూనిట్లు మంజూరు కాగా అవి ప్రస్తుతం వివిధ దశల్లో పురోగతిలో ఉన్నట్లు మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

## విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే

- లక్ష్యం...సల్వాజీ వెంకటరమణ.
- తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (1104) వైరా--మధిర డివిజన్ సర్వసభ్య సమావేశం...




ఖమ్మం జిల్లా/వైరా టౌన్ జూలై 24 (అక్షరం న్యూస్)

నార్త్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ (ఎన్ పిడిసిఎల్)లో పనిచేస్తున్న విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (1104) నిరంతరం కృషి చేస్తోందని యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సల్వాజీ వెంకటరమణ తెలిపారు.ఖమ్మం జిల్లా వైరాలోని కేవీకే ఆడిటోరియంలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (1104) ఆధ్వర్యంలో వైరా--మధిర డివిజన్

**స్థాయి సర్వసభ్య సమావేశం నిర్వహించారు.**

సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి సల్వాజీ వెంకటరమణతో పాటు యూనియన్ గౌరవ సలహాదారు తక్కెళ్లపల్లి శేషగిరిరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ, విద్యుత్ ఉద్యోగులు సంస్థ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సేవా సమస్యల పరిష్కారంలో యూనియన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు. విధి నిర్వహణలో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించాలని ఉద్యోగులకు సూచించారు.అనంతరం వైరా, మధిర డివిజన్‌లకు నూతన కమిటీలను ఎన్నుకున్నారు.

వైరా డివిజన్ కమిటీ:–అధ్యక్షుడు -- ఎస్. రాజరత్నంప్రధాన కార్యదర్శి -- వై. జార్జ్

వర్కింగ్ ప్రెసిడెంట్ -- టీ. వెంకటేశ్వరరావుఅదనపు కార్యదర్శి -- వై. వెంకట్రామిరెడ్డికోశాధికారి -- కే. శ్రీకాంత్మధిర డివిజన్ కమిటీ:అధ్యక్షుడు -- కర్లకంటి శ్రీనివాసరావుకార్యదర్శి -- శాఖమూరి కోటేశ్వరరావువర్కింగ్ ప్రెసిడెంట్ -- వినుకొండ కృష్ణఅదనపు కార్యదర్శి -- వెంపటి దీపక్కోశాధికారి -- పిడియాల నాగరాజుకృష్ణ ప్రసాద్‌తో పాటు పలువురు సభ్యులు కమిటీలో ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శ్రీధర్, జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి, జిల్లా కార్యదర్శి పూజా రమేష్తో పాటు యూనియన్ నాయకులు, విద్యుత్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వయం ఉపాధితో యువత ఆర్థికంగా ఎదగాలి

- వైరా వైస్ చైర్మన్ కట్ల సంతోష్



ఖమ్మం జిల్లా/ వైరా టౌన్ జూలై 24(అక్షరం న్యూస్)

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధి లోని 9వ వార్డులో రిలయన్స్ ట్రెండ్స్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన కేఫ్ డిలైట్ హోటల్‌ను వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ శుభారంభం చేశారు. రిబ్బన్ కట్ చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం హోటల్‌ను ప్రారంభించి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కట్ల సంతోష్ మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా యువత ప్రభుత్వ ఉద్యోగాలపైనే ఆధారపడకుండా స్వయం ఉపాధి రంగంలోకి అడుగుపెట్టి ఆర్థికంగా ఎదగాలని సూచించారు. చిన్న స్థాయిలో ప్రారంభించిన వ్యాపారాలను క్రమశిక్షణ, నాణ్యత, వినియోగదారుల విశ్వాసంతో ముందుకు తీసుకెళితే అవి పెద్ద సంస్థలుగా ఎదిగే అవకాశం ఉంటుందని అన్నారు. వ్యాపారంలో విజయం సాధించాలంటే నిబద్ధత, నిజాయితీ, సేవాభావం ఎంతో అవసరమని పేర్కొన్నారు.వైరా పట్టణంలో కొత్త వ్యాపార సంస్థలు ఏర్పడడం స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు పట్టణ ఆర్థికాభివృద్ధికి కూడా దోహదపడుతుందని ఆయన అన్నారు. వినియోగదారులకు పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన ఆహారాన్ని అందిస్తూ మంచి పేరు సంపాదించాలని హోటల్ యాజమాన్యానికి సూచించారు. కేఫ్ డిలైట్ హోటల్ ప్రారంభం సందర్భంగా స్థానిక స్నేహితులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొని యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దమ్మాలపాటి రమేష్, బొల్లినేని రామారావు, తూము కోటేశ్వరరావు, బోడెపూడి శివయ్య, డిలీట్ హోం కేఫ్ నిర్వాహకులు శీలం రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు



## నేడు వైరాలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్

- జన్మదిన వేడుకలు..
- భారీ అన్నదానానికి ఏర్పాట్లు..
- కాంగ్రెస్ శ్రేణులకు కట్ల సంతోష్ పిలుపు..



ఖమ్మం జిల్లా/ వైరా టౌన్ జూలై 24 (అక్షరం న్యూస్)

వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలను నేడు (25-07-2026) వైరాలో ఘనంగా నిర్వహించనున్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ఆధ్వర్యంలో జరిగే ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు.ఉదయం వైరా రింగ్ రోడ్డులో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించనున్నారు. అనంతరం ఇండోర్ స్టేడియం సమీపంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎమ్మెల్యే రాందాస్ నాయక్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్న నాయకుడని అన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ప్రత్యేక గుర్తింపు పొందిన ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను ప్రజల పండుగలా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కట్ల సంతోష్ విజ్ఞప్తి చేశారు.

## కనీస వేతనం 26 వేలు ఉండేలా జి వో ను రూపొందించాలని డిమాండ్ చేస్తూ జులై 28న జరిగే ధర్నా ను జయప్రదంచేయండి..




ఖమ్మం జిల్లా/ తల్లాడ జూలై 24 (అక్షరం న్యూస్)

అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26000 ఉండే విధంగా జీవోను తయారుచేసి సమగ్ర చట్టం ఏర్పాటు చేసి సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28వ తారీఖున ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ తల్లాడ మండల కేంద్రంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రగతిశీల తెలంగాణ హమాలి అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి శ్రీనివాసరావు మాట్లాడుతూలి మిల్లులలో పనిచేస్తున్న గుమస్తా, ఆపరేటర్ (మేస్త్రీ), దినసరి కూలీలు, బట్టీ పైన పని చెసే మహిళా కూలీలు , వాచ్మెన్లకు కూడా చట్టబద్ధ హక్కులు అమలు కావటం లేదు. రైస్, దాల్, ఆయిల్, ఫ్లోర్, విత్తనశుద్ధి, స్పిన్నింగ్, జిన్నింగ్, డిస్టిలరీస్ ఉ బ్రేవరీస్, మార్కెట్లు లాంటి మిల్లులు, సంస్థల్లో, షాపుల్లో పనిచేసే కార్మికులకు చట్టాలన్నీ వర్తిస్తాయని ప్రభుత్వం చెబుతున్నది. ఫ్యాక్టరీస్ యాక్ట్ పి.ఎఫ్.. ఇ.ఎస్.ఐ., గ్రాట్యూటీ, ప్రమాద నష్టపరిహార చట్టం, బోనస్ లాంటి చట్టాలు వీరికి ఖచ్చితంగా అమలు చేయాలి. 10 మంది కార్మికులు పని చేసే సంస్థ ఈఎస్ఐ అమలు చేయాలి. 20 మంది దాటితే పి.ఎఫ్. వర్తిస్తాయి. లేబర్ వెల్ఫేర్ ఫండ్ చెల్లించాలి. మస్టర్ రోల్స్ పాటించాలి. కానీ ఇవేవి యజమానులు అమలు చేయడం లేదు. వీటిని అమలు చేయాల్సిన ప్రభుత్వం వాటి గురించి పట్టించుకోవడం లేదు. కార్మికులు సంఘటితంగా సంఘాలు స్థాపించుకున్న చోట మాత్రమే కొన్ని చట్టాలు అమలు చేయించుకోగలుగుతున్నారు. కార్మికులకు చైతన్యం లేనిచోట యజమానులు ఇష్టారాజ్యమే కొనసాగుతున్నది. కావున నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో చాలీచాలని వేతనాలతో మిల్లు కార్మికులు, హమాలీ కార్మికులు కుటుంబాల బ్రతుకులు వెల్లదీస్తున్నారు. ఇకనైనా తెలంగాణ ప్రభుత్వం పై డిమాండ్లు పరిశీలించి వాటి అమలుకు చర్యతీసుకోవాలని డిమాండ్ చేసారు కావున వివిధ రంగాలలో పని చెసే హమాలీ అండ్ మిల్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని కారిక్రమాన్ని విజయమంతం చేయాలనీ అన్నారు .ఈ ప్రచారకార్యక్రమంలో టి యు సి ఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియా హమాలీ కార్మికులు జి కృష్ణ జి నర్సరావు డి నరేష్ శ్రీనివాస్ రాంబాబు లక్ష్మీనారాయణ వెంకటేశ్వర్లు రాఘవ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రక్త దానం చేద్దాం రండి

- మీ రక్తం ఒక ప్రాణాన్ని కాపాడగలదు.
- డాక్టర్ కాపా మురళీకృష్ణ



ఖమ్మం జిల్లా/ వైరా టౌన్ జూలై 24 (అక్షరం న్యూస్)

వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయ క్జన్మదినోత్సవం సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్నినిర్వహిస్తున్నాము .అని డాక్టర్ సెల్ మేడికల్ వింగ్ జిల్లా చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ తెలిపారు. ప్రమాదాల్లో గాయపడిన వారికి శస్త్రచికిత్సల సమయంలో ప్రసవ సమయంలో అత్యవసరంగా తలసేమియా బాధిత చిన్నారులకు రక్తం ఎంతో అవసరం.మీరు చేసే రక్తదానం కొద్ది నిమిషాల సమయం మాత్రమే... కానీ ఒకరి జీవితాన్ని కాపాడగలదు! అని రండి... రక్తదానం చేద్దాం ప్రాణాలను కాపాడుదాం మీరక్తదానంమరొకరిజీవనదానం అని అన్నారు శనివారం ఉదయం 9:00 గంటలకు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందుప్రతి ఒక్కరూ పాల్గొని ఈ మహోన్నతమైన సామాజిక సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మనవి చేశారు.

## రైతులు నీటి లభ్యతను

- బట్టి పంటలను ఎంపిక చేసుకోవాలి..
- తల్లాడ వ్యవసాయ శాఖ అధికారి ఎండి తాజుద్దీన్




ఖమ్మం జిల్లా/ తల్లాడ జూలై 24 (అక్షరం న్యూస్)

ఎల్‌నినో ప్రభావం -- కాంటింజెన్సీ ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కార్యక్రమం శుక్రవారం తల్లాడ మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామపంచాయితీ లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులకు కాంటింజెన్సీ ప్రణాళిక, ప్రత్యామ్నాయ పంటలు, నీటి సంరక్షణ మరియు వాతావరణ పరిస్థితులకు అనుగుణమైన వ్యవసాయ పద్ధతులపై అవగాహన కార్యక్రమం గొల్లగూడెం గ్రామపంచాయతీలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం.డి. తాజుద్దీన్ మాట్లాడుతూ, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు నీటి లభ్యతను బట్టి పంటలను ఎంపిక చేసుకోవాలని, అధిక నీటి అవసరమయ్యే పంటలకు బదులుగా పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, నూనెగింజలు మరియు ఇతర ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. అలాగే నేల తేమ సంరక్షణ, సమతుల్య ఎరువుల వినియోగం, వాతావరణ సూచనలను అనుసరించి సాగు పనులు చేపట్టాలని రైతులకు వివరించారు.మండల అభివృద్ధి అధికారి ఏ శ్రీధర్ రాజు మాట్లాడుతూ, వ్యవసాయ, పశుసంవర్ధక, నీటి పారుదల తదితర శాఖలు సమన్వయంతో రైతులకు అవసరమైన అవగాహన కార్యక్రమాలను గ్రామస్థాయిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సూచనలను ప్రతి రైతు పాటించాలని కోరారు.వెటర్నరీ డాక్టర్ రాజు పశువుల ఆరోగ్య సంరక్షణ, పశుగ్రాస నిర్వహణ, వర్షాభావ పరిస్థితుల్లో పశుసంపదను రక్షించుకునే చర్యలపై రైతులకు సూచనలు అందించారు.ఇరిగేషన్ శాఖ ఏఈ శ్రీమతి అరుణ అందుబాటులో ఉన్న సాగునీటిని పొదుపుగా వినియోగించడం, నీటి వనరులను సంరక్షించడం మరియు ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో గొల్లగూడెం సర్పంచ్ శ్రీమతి ఉమాదేవి , గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీమతి కవిత , వార్డు సభ్యులు శ్రీమతి బొగ్గుల కృష్ణకుమారి , ఇస్నేపల్లి వెంకటేశ్వర్లు , ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ సిబ్బంది. గొల్లగూడెం గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రైతులు ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ శాఖ సూచించిన కాంటింజెన్సీ ప్రణాళికను అమలు చేసి, ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి సంరక్షణ చర్యలను పాటించడం ద్వారా పంట నష్టాలను తగ్గించుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## విద్యుత్ ఉచ్చుకు ఎలుగుబంటి బలి

- ముగ్గురు నిందితుల అరెస్టు..




ఖమ్మం జిల్లా/తల్లాడ టౌన్ జూలై 24 (అక్షరం న్యూస్)

తల్లాడ ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని లోకారం రిజర్వ్ ఫారెస్ట్‌లో షెడ్యూల్--× కింద అత్యంత రక్షిత వన్యప్రాణి అయిన ఎలుగుబంటిని అక్రమంగా విద్యుత్ ఉచ్చుతో వేటాడిన ఘటనను అటవీ శాఖ ఛేదించింది. ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన అధికారులు, వన్యప్రాణి సంరక్షణ చట్టం--1972తో పాటు ఇతర సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసి సత్తుపల్లి న్యాయస్థానంలో హాజరుపరుస్తున్నట్లు వెల్లడించారు.తల్లాడ ఫారెస్ట్ రేంజ్‌లోని లోకారం రిజర్వ్ ఫారెస్ట్, లోకారం సౌత్ బీట్, కంపార్ట్మెంట్ నంబర్--127లో ఈ నెల 23న విశ్వసనీయ సమాచారం మేరకు అటవీ అధికారులు తనిఖీలు నిర్వహించగా, ఎలుగుబంటి మృతదేహం కనిపించింది. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన అధికారులు వెదురు పొదలో సుమారు 2.20 కిలోల బైండింగ్ వైర్ కాయిల్‌ను స్వాధీనం చేసుకుని పంచనామా నిర్వహించారు. అనంతరం కల్లూరు పశువైద్య సహాయ శస్త్రచికిత్స నిపుణుడితో పోస్టుమార్టం నిర్వహించారు.పోస్టుమార్టం నివేదికతో పాటు ప్రాథమిక దర్యాప్తులో అక్రమంగా విద్యుత్ లైన్లను ఉపయోగించి వేటాడడం వల్ల ఎలుగుబంటి విద్యుదాఘాతానికి గురై మృతి చెందినట్లు నిర్ధారణ అయిందని అధికారులు తెలిపారు. అనంతరం వేగంగా దర్యాప్తు చేపట్టిన అటవీ శాఖ అధికారులు ఈ ఘటనకు బాధ్యులైన అజ్మీరా నాగరాజు, దేవానబోయిన వెంకట నరసింహారావు, అజ్మీరా రమేష్‌లను గుర్తించి అరెస్టు చేశారు.నిందితులపై వన్యప్రాణి సంరక్షణ చట్టం--1972తో పాటు ఇతర సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసి నేడు సత్తుపల్లి కోర్టులో హాజరుపరుస్తున్నట్లు అటవీ శాఖ వెల్లడించింది. విద్యుత్ లైన్ల ద్వారా వేటాడటం, విషప్రయోగం, ఉచ్చులు ఏర్పాటు చేయడం వంటి వన్యప్రాణి వేటకు సంబంధించిన అక్రమ చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించింది. అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే సమీప అటవీ అధికారులకు సమాచారం అందించి వన్యప్రాణుల సంరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరింది.ఈ తనిఖీలు, దర్యాప్తులో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ జి. ఉమ ఆధ్వర్యంలో డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు పి. సురేష్ కుమార్, జి. బాలాజీ, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కిషోర్ కుమార్‌తో పాటు ఎం.డి. అజాం అలీ, సిద్ధరావు, ఉమా మహేశ్వరరావు, శ్రీకాంత్, భీమా తదితర అటవీ సిబ్బంది పాల్గొన్నారు.